# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 28, మే 2024 16 పేజీలు




## పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా



16లో..

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

# ఓటెత్తిన పట్టభద్రులు



2లో..

- బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్
- బరిలో 53 మంది అభ్యర్థులు
- 12 జిల్లాలో, 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్
- 605 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- మొత్తం ఓటర్ల సంఖ్య 4,63,839
- ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు
- సాయంత్రం 4 గంటల వరకు 68.65 శాతం పోలింగ్ నమోదు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిలాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు సాగింది. ఓటేసేందుకు పట్టభద్రులు పోటెత్తారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో సాయంత్రం 4 గంటల వరకు 68.65 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఈసీ వెల్లడించింది.







## సింగరేణి ఇతర రంగాల్లో మరింత ముందుకు



2లో..

- సోలార్ పవర్‌తో పాటు విండ్ పవర్ విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి
- ఇతర ప్రాంతాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు
- అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు

**భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త**

ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ ఇప్పటికే బొగ్గు ఉత్పత్తి రంగంలో దూసుకుపోతున్న క్రమంలో థర్మల్ విద్యుత్‌ను సైతం ఉత్పత్తి చేసి తెలంగాణ రాష్ట్రంకు విద్యుత్ కొరత లేకుండా చేస్తున్నది. బొగ్గు, థర్మల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న క్రమంలో సోలార్ పవర్‌ను సైతం ఉత్పత్తికి శ్రీకారం చుట్టి సక్సెస్ కావటంతో అదే రంగంలో మరింత ముందుకు సాగాలని ప్రణాళికలను సిద్ధం చేసింది. సింగరేణి విస్తరించి ఉన్న ఆరు జిల్లాల పరిధిలో ఓపెన్‌కాస్టు మట్టి గుట్టలపై విండ్ పవర్‌ను ఉత్పత్తి చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు సింగరేణి ఉన్నతాధికారులు సోలార్ పవర్‌ను ఉత్పత్తి చేయటం విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

# ఖరీఫ్ పనులు ప్రారంభం...

## వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ... బిజీ...



9లో..

**నర్సంపేట, మే 27, ప్రభాతవార్త:**

నర్సంపేట డివిజన్‌లో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మే మాసంలోనే అకాల వర్షాలు నిరంతరంగా కురుస్తుండటంతో రైతులు ముందస్తుగా ఖరీఫ్‌పనులకు శ్రీకారం చుట్టారు. యుద్ధ ప్రాతిపాదికన భూములు చదును చేసి విత్తనాలు వేస్తున్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం నెల రోజుల ముందే ఖరీఫ్ పనులకు శ్రీకారం చుట్టారు. దాదాపు పది నెలల పాటు మొకం చాటేసిన వర్షాలు, రబిలో వేసిన పంటలు చేతికొస్తాయో రావో అనే పరిస్థితి నెలకొన్న దృష్ట్యా మే మొదటి వారంలోనే అకాల వర్షాలు భారీగా కురువడంతో కొన్ని గ్రామాల్లో చెరువుల్లోకి నీరు చేరుకుంది. ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్ కంటే ముందు కొన్ని గ్రామాల రైతులు తమ వ్యవసాయ బావుల క్రింద వేరుశనగ, మొక్కజొన్న పంటలను సాగు చేస్తుంటారు.

## నమ్మకంగా ఉంటూ నమ్మించి మోసం



2లో..



- రాజుపేట కెనరా బ్యాంక్‌లో బంగారం మాయం
- బ్యాంకును ముట్టడించిన ఖాతాదారులు
- బ్యాంకు సిబ్బందిపైనా అనుమానాలు
- ఖాతాదారులు ఆందోళన చెందొద్దన్న మేనేజర్‌లు
- 2కేజీల బంగారం మాయం అయ్యిందని నిర్ధారణ
- ఖాతాదారులకు బంగారం కానీ డబ్బులు కానీ ఇస్తాం

# ఓటెత్తిన పట్టభద్రులు

## సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ వివరాలు

| జిల్లా | పోలింగ్ | పట్టభద్రులు | ఓటేసినవారు | మొత్తం స్టేషన్లు |
|---|---|---|---|---|
| సిద్ధిపేట | 05 | 4679 | 3267 | 69.82 |
| జనగామ | 27 | 23419 | 16767 | 71.60 |
| హనుమకొండ | 67 | 43729 | 31141 | 71.21 |
| వరంగల్ | 59 | 43812 | 31036 | 70.84 |
| మహబూబాబాద్ | 36 | 34933 | 24285 | 69.52 |
| ములుగు | 17 | 10299 | 7677 | 74.54 |
| భూపాలపల్లి | 16 | 12535 | 8669 | 69.16 |
| భద్రాద్రి | 55 | 40106 | 27294 | 68.05 |
| ఖమ్మం | 118 | 83879 | 54973 | 65.54 |
| భువనగిరి | 37 | 34080 | 22988 | 67.45 |
| సూర్యాపేట | 71 | 51497 | 36367 | 70.62 |
| నల్లగొండ | 97 | 80871 | 53981 | 66.75 |
| **మొత్తం** | **605** | **463839** | **318445** | **68.65** |

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఎన్నికలో మూడు ఉమ్మడి జిల్లాలను నుంచి 4,63,839 మంది గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఈసీ రూల్స్ ప్రకారం సాయంత్రం 4 గంటలలోపు పోలింగ్ బూత్‌లో ఉన్న వారికి అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. కాగా, ప్రాధాన్యత ఓటు పద్ధతి అయినందున ఈవీఎంలను వినియోగంచే అవకాశం లేకపోవడంతో బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరిగింది. ఒక పోలింగ్ కేంద్రంలో సగటున 800 మంది ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పోలింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

### వరంగల్‌లో 70.83శాతం

వరంగల్ జిల్లాలో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో సాయంత్రం 4 గంటల వరకు 70.83శాతం పోలింగ్ నమోదు అయింది. పోలింగ్ అనంతరం పోలీస్ భద్రత మధ్య బ్యాలెట్ బాక్కులు, ఇతర ఎన్నికల సామగ్రిని ఎన్నికల అధికారులు, సిబ్బంది వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తీసుకవచ్చారు. జిల్లాలోని 59 పోలింగ్ కేంద్రాల నుంచి సేకరించిన వెంటనే బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని అధికారులు పటిష్ట భద్రత మధ్య నల్లగొండకు తరలిస్తారు.

### ఓటేసిన ప్రముఖులు..

హనుమకొండ పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఓటేశారు. వరంగల్ జిల్లా కాశిబుగ్గలోని వివేకనంద కళాశాలలో శాసనమండలి చైర్మన్ బండ ప్రకాశ్, హనుమకొండ తేజస్వీ పాఠశాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓటింగ్‌లో పాల్గొన్నారు.

### నోటాకు వేసే అవకాశం లేదు...

ఓటర్లు పోలింగ్ కేంద్రంలో అధికారులు ఇచ్చిన వైలెట్ రంగు పెన్నుతో ప్రాధాన్యతకు టిక్ చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఎడమచేతి చూపుడు వేలుకు సిరా చుక్క పెట్టినందు వల్ల ఈ ఎన్నికల్లో ఎడమచేయి మధ్యవేలుకి వేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నోటాకు ఓటు వేసే అవకాశం లేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 68.65 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఈసీ వెల్లడించింది. కొన్నిబూత్‌లలో ఇప్పటికీ ఓటర్లు క్యూలో ఉండటంతో పూర్తిస్థాయి పోలింగ్ శాతం వివరాలు వెల్లడి అయ్యేందుకు ఆలస్యమయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ఉప ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదు చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సోమవారం స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేశారు. ఈ ఎన్నికల విధులో మూడు వేల మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 605 పోలింగ్ కేంద్రాల్లో ఎలక్షన్ ప్రక్రియ కొనసాగింది. మద్యం దుకాణాలు మూసివేసి పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఈ ఉప ఎన్నికల బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. కాగా, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. ఈ ఉప ఎన్నికను బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్‌ఎస్ తరుఫున రాకేష్‌రెడ్డి, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి బరిలోకి దిగారు. జూన్ 5న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఫలితం రానుంది.





# నమ్మకంగా ఉంటూ నమ్మించి మోసం

**మంగపేట మే27, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని రాజుపేట కెనరా బ్యాంకులో బంగారం మాయం కావడం విషయం అందరికీ తెలియడంతో ఖాతా దారులు సోమవారం ఉదయం బ్యాంకు ముందు ఆంధోళనకు దిగారు. ఈవిషయం తెలుసుకున న్ని కెనరా బ్యాంకు పై అధికారులు సోమవారం బ్యాంకు వద్దకు చేరుకుని జరిగిన పరిణామాలపై వివరాలు సేకరించారు. ఖాతాదారులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఖాతాదారులు ఆంధోళన విరమించారు. బయటి వ్యక్తుల వద్ద కూడా పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్ళు చేశాడని తెలిసింది. సోమవారం బ్యాంకు తెరవడంతో వందలాధి ఖాతా దారులు బ్యాంకు వద్దకు చేరుకుని ఆంధోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మంగపేట ఎస్‌ఐ రవి కుమార్ బ్యాంకు వద్దకు చేరుకుని ఖాదా దారులను శాంతింప జేశారు. అక్కడికి వచ్చిన బ్యాంకు అధికారులతో మాట్లాడించారు మాయమైన బంగారం స్థానంలో ఖాతాదారులకు త్వరలోనే రీఎంబర్స్‌మెంట్ చేస్తామని వారు హామీ ఇవ్వడంతో ఖాతా దారులు ఆంధోళన విరమించారు. బ్యాంకులో బంగారం మాయమైన విషయం తెలవడంతో అధికారులు ఈనెల 22న కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. బ్యాంకులో జరిగిన బంగారం మాయంపై ఖాతాదారులు ఆంధోళన చెంద వద్దని కెనరా బ్యాంకు జాతీయ బ్యాంకు కాబట్టి నష్ట పోయిన ఖాతాదారులకు బంగారం మళ్ళీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని బ్యాంకు అధికారులు తెలిపారు. ఈసంఘటన బ్యాంకుపై ఎటువంటి ప్రభావం చూపదని బ్యాంకు పని దినాలు మామూలుగానే ఉంటాయని మాయమైన బంగారం ఖాతా ధారులను గుర్తించే పనిలో తమ సిబ్బంది ఉన్నారని త్వరలో ఖాతా దారునుల గుర్తించి వారికి బంగారం కావాలంటే బంగారం లేదంటే డబ్బులు ఇవ్వడానికి సిద్ధ ంగా ఉన్నట్టు రీజనల్ డీజీఎం శ్రీనివాసరావు, ఏజీఎంలు భరోసా కల్పించారు. అప్రైజర్ చేతివాటంతో రాజుపేట కెనరా బ్యాంకు డీజీఎం, ఏజీఎం సందర్శించారు. సోమవారం మండలంలోని రాజుపేటను సందర్శించి బంగారం మాయమైన దానిపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకులో 3వేల బంగారం ప్యాకెట్‌లకు 27ప్యాకెట్ల మాయమైనట్లు తెలిపారు.

బంగారం 2కేజీలు ఉంటుందని వాటి విలువ 1కోటి 50లక్షలు ఉంటుదని అంచనా వేసినట్లు తెలిపారు. బ్యాంకు నియమ నిబంధనల మేరకు నియమించిన అప్రైజర్ నమ్మకంతో బ్యాంకు సిబ్బందిని నమ్మకంగా ఉంటూ మోసం చేసినట్లు తెలిపారు. ఇందులో బ్యాంకు సిబ్బంది ప్రమేయంపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని బ్యాంకులో పని చేస్తున్న సిబ్బంది స్థానంలో కొత్త సిబ్బందిని నియమించి ఖాతా దారులకు సేవలు అందిచనున్నట్లు తెలిపారు. అయితే బ్యాంకు సిబ్బందిపై కూడా ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ చేపట్టారు. ముందు నుండే పక్కా ప్లాన్ ప్రకారం స్థానికంగా ఉంటూ అందరితో కలిసి మెలిసి ఉంటూ నటించి చుట్టు ప్రక్కల గ్రామాలతో వారితో సంబందాలు పెంచుకుని అందిన కాడికి నమ్మకంగా పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని, బ్యాంకులో కొంత బంగారాన్ని ఎత్తు కెళ్ళాడు ఈవిషయం తెలుసుకున్న బ్యాంకు ఖాతా దారులు, డబ్బులు ఇచ్చిన వారు లబోదిబో అంటున్నారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు.

# సింగరేణి ఇతర రంగాల్లో మరింత ముందుకు

(మొదటి పేజీ తరువాయి..)

### సింగరేణిలో థర్మల్, సోలార్ పవర్ ఉత్పత్తి...

ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, రవాణా రంగంలో మాత్రమే దృష్టి సారించగా 2016లో జైపూర్ వద్ద రెండు యూనిట్ల ప్లాంట్‌ల ద్వారా 1200 మెగావాట్లా థర్మల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. ఆ తర్వాత మొదటి దశలో సింగరేణిలోని 11 డివిజన్‌లుండగా అందులో 9 ఏరియాల్లో 13 సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి 235 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి పవర్‌గ్రిడ్‌లకు సరఫరా చేస్తున్నది. రెండో దశలో భాగంగా 232 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయటం కోసం ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా మందమర్రిలో 67.5, రామగుండం పరిధిలోని ఓవర్‌బర్డెన్ డంప్‌లో 37 మెగావాట్ల ప్లాంట్, శ్రీరాంపూర్ ప్రాంతంలో 27.5, కొత్తగూడెంలో 32.5, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ సెంటర్‌లో 32.5, ఇల్లందులో 37.5 మెగావాట్ల ప్లాంట్‌ల నిర్మాణం చేయనున్నారు. ఇక జైపూర్ పవర్ ప్లాంట్‌ను విస్తరించటంలో భాగంగా రెండో దశలో 800 మెగావాట్ల మూడవ యూనిట్‌ను నిర్మించేందుకు ఇప్పటికే శంకుస్థాపన చేశారు. ఇందు కోసం రూ. 5900 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు.

### ఇతర రాష్ట్రాల్లో సైతం...

వ్యాపార విస్తరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక తదితర ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలపై సింగరేణి సంస్థ ఇప్పటికే అద్యయనం చేస్తోంది. అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గల రిజర్వాయర్‌లపై వెయ్యి మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సింగరేణి సంస్థ సిద్ధమైంది.

### జేకే ఓసీపీలో పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్లాంట్...

స్థిరమైన ఇంధన వనరులను వినియోగించుకొని ముందుకు సాగాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మేరకు సింగరేణి సంస్థ కార్యాచరణను రూపొందించుకుంది. ఇందులో భాగంగా ఇల్లందు సమీపంలోని జేకే ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు వద్ద అనుకూలంగా ఉండటంతో పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సింగరేణి సంస్థ ప్రణాళికలను సిద్ధం చేసింది. కింది ప్రాంతంలో డ్యామ్ నిర్మించి అందులో స్టోర్ అయిన నీటిని పంప్‌ల ద్వారా ఎత్తైన ప్రాంతానికి పంపించి తిరిగి కిందకు తీసుకువస్తూ టర్బైన్లను తిప్పడం వల్ల పవర్ జనరేట్ అవుతుంది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. ఇలా పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ నెలకొల్పడానికి సింగరేణి సంస్థ అన్ని ఏర్పాట్లు చేసుకుంది. ఇదే విషయంలో సింగరేణి ఉన్నతాధికారులు తెలంగాణ ప్రభుత్వంకు నివేదికను అందజేశారు.


### పవన విద్యుత్ ఉత్పత్తికి చర్యలు...

రాష్ట్రంలో పవన విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలు ఉన్న నేపద్యంలో అటువైపు కూడా అడుగులు వేసేందుకు సింగరేణి సంస్థ సిద్దమైంది. ఓపెన్‌కాస్టు ప్రాజెక్టుల వద్ద బొగ్గు వెలికితీత కోసం తవ్వి తీసిన మట్టి గుట్టలపై పవన విద్యుత్‌కు సంబందించిన ఏర్పాట్లు చేసుకోవచ్చని సింగరేణి సంస్థ భావిస్తున్నది. ఇందుకోసం ప్రణాళికలు సైతం రెడీ చేసుకోగా త్వరలో తెలంగాణ ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చే అవకాశాలు రానున్నట్లు సమాచారం. బొగ్గు, థర్మల్, సోలార్ రంగంలో ముందంజలో ఉన్న సింగరేణి సంస్థ పవన విద్యుత్ విషయంలో అడుగులు వేయాలని భావిస్తున్నది.

# విశ్వకర్మ లెజెండరీ పురస్కారం అందుకున్న డా॥ కాసుల విష్ణు ఆచార్య

**వరంగల్ కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త :**

అఖిల భారతీయ స్థాయిలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో విశ్వకర్మ లెజెండరీ పురస్కార ప్రదానోత్సవం అందించడం జరిగింది. సోమవారం ఈ అవార్డుల ప్రధానోత్సవం అందించడం జరిగింది. సోమవారం ఈ అవార్డుల ప్రధానోత్సవం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఆప్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ కార్పోరేషన్ చైర్మన్ బ్రహ్మ శ్రీ డా॥ తల్లోజు ఆచార్య, యాదాద్రి దేవాలయ స్థాపతి పద్మశ్రీ వేలు అనంద్ ఆచార్య, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ స్పెషల్ కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఇంకా ఇతర అతిరధ మహారధులు ముఖ్య అతిథులుగా పాల్గొని అవార్డుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ అవార్డులు ప్రధాన ఉత్సవంలో వరంగల్ నగరానికి చెందిన బ్రహ్మ శ్రీ డా॥కాసుల విష్ణు ఆచార్యకు విశ్వకర్మ లెజెండరీ పురస్కారం అందుకోవడం జరిగింది. ఈయన వాస్తు జ్యోతిష్య రీసెర్చ్ కేటరిగిలో నాగ సర్ప దోషం పై రీసెర్చ్ చేసి విశ్వకర్మ లెజెండ్ అవార్డు ప్రధాన ఉత్సవానికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా డా॥ కాసుల విష్ణు ఆచార్య మాట్లాడుతూ..డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా పని చేసి 14 వేలాది మంది తెలుగు రాష్ట్రాలు, ముంబై, కలకత్తా యువతకు శిక్షణ నైపుణ్యాలు ఉపాధి కల్పించినందుకు, మాజి రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం లీడ్ ఇండియా ఫౌండేషన్‌లో మాస్టర్ ట్రైనర్ ఫర్ సంయుక్త ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ టీచర్లుకి పర్సనాలిటీ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వడం జరిగిందని అందులో నాగసర్పదోషంపై రీసెర్చ్ చేసినందుకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డును అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అవార్డును అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. దత్తా ఉపాసకులు, వాస్తు, జ్యోతిష్య సిద్ధాంతి, శ్రీగురు వాస్తు జ్యోతిష్య రీసెర్చ్ సంస్థ థర్డ్ ఐ టెక్నాలజీస్ ఫౌండర్ కూడా పాల్గొన్నారు.



# మల్లూరు గుట్టపై చక్రస్నానం


**సాయంత్రం వైభవంగా నాగవెల్లి**

**కొనసాగుతున్న శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు**

*మంగపేట మే27, ప్రభాతవార్త*







మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 9వ రోజు కార్యక్రమాల్లో బాగంగా చతుస్థానార్చన, ఉత్సవ మూర్తులకు అభిషేకం అనంతరం చింతామణి మధ్దకు ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలను తీసుకువెళ్లి సుదర్శనా నర్సింహ హావనం, పవిత్ర జలం చింతామణి వద్దకు వెళ్లి పవిత్ర జలంలో విగ్రహాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ చక్రస్నానం చేయించారు. సాయంత్రం బ్రహ్మోత్సవాల్లో బాగంగా గుట్టపై మహా పూర్ణాహుతి, నాగవెల్లి ద్వాదశ ఆరాధన, పుష్పయాగం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను చక్రస్నానం అనంతరం రకరకాల పూలతో సర్వాంగ సు oదరంగా అలంకరించారు. మండలంలో రంగుల ముగ్గులు వేశారు పూలతో అలంకరించారు. గత 5రోజులుగా మల్లూరు గుట్టకు వచ్చే భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రేపటితో మల్లూరు శ్రీలక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# బొగ్గుల వాగుపై హై లెవల్ వంతెన నిర్మించాలి

**వంతెన కొట్టుకుపోయిన పట్టించుకోని అధికారులు**

**బొగ్గుల వాగును సందర్శించిన సిపిఎం పార్టీ**

**సిపిఎం పార్టీ ఏజెన్సీ నాయకులు జి. రవిగౌడ్**

**ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు**

*ములుగు, మే 27, ప్రభాతవార్త :*





ములుగు మండలంలోని సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బొగ్గుల వాగు పై గతంలో ఉన్న లో లెవల్ వంతెన కొట్టుకుపోయింది. దీనితో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా కొట్టుకుపోయిన రోడ్డుపైన ప్రజలు నడవలేక పోతున్నారు. ఈ సందర్భంగా సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ఏజెన్సీ బృందం ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రవిగౌడ్‌తో పాటు గుండమీది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వాపూర్ జిపి పరిధిలోని జగన్నగూడెం ప్రజలు మరియు గొత్తి కోయలు అలాగే కొత్తగూడెం మండలం ఓటాయి రాంపూర్ గిరిజనులు ఈ దారి గుండా ప్రతి రోజు ప్రయాణం చేస్తారు. అయితే ఇటీవల కరిసిన అకాల వర్షాలకు బ్రిడ్జిపైన ఉన్న బిల్లలు కొట్టుకొని పోయి రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. అలాగే అంకన్నగూడెంకు రోజుకు రెండు ట్రిప్పులు పోయే ఆర్టీసీ బస్సు రోడ్డు సరిగా లేనందున బస్సు నడువడం లేదని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జూలై నుండి నవంబర్ వరకు ఐదు నెలల పాటు వాగు దాటలేక గర్భిణీ స్త్రీలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత పది సంవత్సరాల క్రితం జగన్నగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు అక్క చెల్లెళ్లు వాగు దాటుతుండగా అందులో కొట్టుకుపోయి మరణించారని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది వరకు ఉన్నా రీతిలో లో లెవల్ వంతెనపై బిల్లలు వేయించాలని, అలాగే హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని వారు మంత్రి సీతక్కను కోరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్, ల్యాదల్ల రవి, జాడి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు ఓటు వేసినందుకు కృతజ్ఞతలు

**మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ**

**ఓటు హక్కు వినియోగించుకున్న మల్లాడి రాంరెడ్డి**

*వెంకటాపూర్, మే 27, ప్రభాతవార్త :*





ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, పట్ట భద్రులకు, పోలీసులకు, ఎన్నికల పోలింగ్ సిబ్బందికి ఆయన రుణపడి ఉంటానని అన్నారు. కాగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల ప్రకారం టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి సూచనల ప్రకారం పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేసిన ఉద్యోగులకు, నిరుద్యోగులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# గుండెపోటుతో ప్రిన్సిపాల్ మృతి

*తొర్రూరు,మే 27,ప్రభాతవార్త*

తొర్రూరు మండలం పోపా అధ్యక్షుడు,దేవరుప్పుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు.ప్రభాకర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా కాకుండా సమాజపరంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పద్మశాలి సమాజం కోసం తొర్రూరు మండల పోపా అధ్యక్షుడిగా పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేశారు.పేద విద్యార్థుల కోసం విరాళాలు సేకరించి వారి ఉన్నత చదువులకు కృషి చేవ్వారు.పద్మశాలీలు ఒక మంచి విద్యావేత్తను సేవా భావం గల వ్యక్తిని కోల్పోయిందని దిగ్భ్రాంతిని వ్యక్తం చేవ్వారు.పద్మశాలి పెద్దలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

*నర్సింహులపేట,మే 27, ప్రభాతవార్త*

పేద కుటుంబంలో యువకుడు క్షనికావేశంలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని కౌంసల్యదేవిపల్లి శివారు రూప్లాతండాలో చోటుచేసుకుంది.స్థానికులు,పోలీసులు తెలిపిన కథనం ప్రకారం రూప్లాతండాకు చెందిన బానోతు సురేష్ ( 27)కు వివాహమైన నాటినుంఇ తరచూ బార్య,భర్తల మధ్య తగాదలతో తన బార్యకు దూరంగా ఉండటంతో మనస్తాపం చెంది తన ఇంట్లో ఎవ్వరులేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నంచగా గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మహబూబాద్ ఏరియా హస్పత్రికి తరలించగా,చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.తండ్రి భద్రు పిర్యాది మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఓటును వినియోగించుకున్న పట్టభద్రులకు కృతజ్ఞతలు

**తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు**

**అచ్చునూరి కిషన్**

*ములుగు, మే 27, ప్రభాతవార్త :*



ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులందరికీ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేసిన పోలీసులకు, పోలింగ్ సిబ్బందికి, ఆరోగ్య సిబ్బందికి, పట్టభద్రులకు, విద్యావంతులకు ఆయన రుణపడి ఉంటానని అన్నారు. కాగా ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలో 198 వ బూత్ లో కిషన్ సతీసమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా పోలింగ్

*తిరుమలగిరి, మే 27, ప్రభాతవార్త:*

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసింది. తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోసం అధికారులు రెండు పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. రెండు బూతులల్లో మొత్తం 1692 మంది పట్టభద్రులకు ఓట్లు ఉండగా 1256 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. 436 మంది ఓట్లు వినియోగించుకోలేదు. 448 పోలింగ్ బూతులో పురుషులు 434 మంది మహిళలు 157 మంది మొత్తం 591 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 75.19 శాతం పోలింగ్ నమోదు కాగా 449 బూతులో పురుషులు 422 మంది మహిళలు 243 మంది మొత్తం 665 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. నిర్వహించారు.

# అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు..!

**-అవకాశమిస్తే పదవులను అడ్డం పెట్టుకొని భూకబ్జాలు..**

**-రాజకీయ స్వలాభం కోసం పూటకో పార్టీ..**

**-ఉనికిని కాపాడుకోవడం కోసమే శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు**

**-విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం**

*కాటారం, మే 27, ప్రభాతవార్త*

మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్యపు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని, రాజకీయ స్వలాభం కోసమూ పూటకో పార్టీని చల్ల నారాయణ రెడ్డి మారుతున్నాడని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. సోమవారం కాటారం మండలకేంద్రమైన గారెపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. బిజేపి పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి ఆదివారం కాటారం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి మంత్రి శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ కాటారం మండల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్యతో పాటు పలువురు



నాయకులు మాట్లాడారు. చల్ల నారాయణ రెడ్డి తన రాజకీయ ప్రసాథనం దివంగత నేత శ్రీపాదరావుతో మొదలు పెట్టి శ్రీధర్‌బాబుతో నీయొక్క రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించినట్లు తెలిపారు. సర్పంచ్‌గా, ఎంపిటీసీ, సహకార సంఘం అధ్యక్షుడిగా, ఎంపిపిగా, జడ్పీటీసీగా అవకాశం కల్పిస్తే పదవులను అడ్డం పెట్టుకొని భూకబ్జాలకు పాల్పడినట్లు ఆరోపించారు. రాజకీయ స్వలాభం కోసం పూటకో పార్టీ మారుతూ ప్రజల్లో ఉనికి కోల్పోయి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో విద్యాపరంగా ఎటువంటి అభివృద్ధి జరగలేదని అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో మండలానికి ఒక జూనియర్ కళశాల, మంథనిలో, మహదేవపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళశాలలు, సెంటినరీ కాలనీలో ఇంజనీరింగ్ కాలేజ్, కాటారంలో ఐటిఐ, పాలిటెక్నిక్ కళశాలలు నిర్మించి ఈప్రాంత బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులకు ఉచిత విద్యను అందుబాటులోకి తెచ్చారని అన్నారు. నేడు రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసమే మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. చల్ల నారాయణ రెడ్డొ పిఏసిఎస్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో మండలంలోని రైతులని అనేక ఇబ్బందులకు గురి చేసి నేడు నీతి వాఖ్యాలు మాట్లాడుతున్నాడని అన్నారు. సరైన సమయంలో ధాన్యం కొనుగోలు చేయకుండా తరుగు పేరుతో కటింగ్ చేసి రైతులను దోచుకొని నేడు రైతుల మీద కపట ప్రేమ నటిస్తున్నాడని, ధాన్యం కొనుగోలు చేసిన 2,3 నెలల వరకు డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసేవారు కాదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కేవలం 3,5 రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాలో డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల తరపున నిలబడి అకాల వర్షాలతో ధాన్యం తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రజలలో నారాయణ రెడ్డి ఉనికిని కాపాడుకోవడం కొరకు మరోసారి మంత్రి శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో పిఏసిఎస్ ఛైర్మన్ తోటపెల్లి ప్రశాంత్ రెడ్డి, గంగారం మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తెప్పెల దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, కాంగ్రెస్ నాయకులు కుంభం రమేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుబాక సుజాత, దబ్బేట రాజేష్, మజీద్, శంకరాంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, కొట్టె ప్రభాకర్, పసుల మొగిలి, జాగరి రాజబాపు, అజ్మీర శ్రీకాంత్ నాయక్, మేడిపల్లి కిరణ్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్

**-70.94 పోలింగ్ శాతం**

*చిట్యాల, మే 27, ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వం వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నిర్వహించిన పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 1656 నమోదైనట్టు అధికారులు తెలిపారు.

## సెల్‌ఫోన్ ల అప్పగింత

*కాటారం, మే 27, ప్రభాతవార్త*



పొగొట్టుకున్న ఫోన్ల ను అప్పగించడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు యంత్రాంగం చురుకైన పాత్రను పోషిస్తుంది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో పొగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి వారికి అప్పగించినట్లు కాటారం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మ్యాక అభినవ్ తెలిపారు. పోలీసు శాఖ ఆచరణాత్మకంగా అడుగులు వేస్తున్న సాంకేతిక పరిజ్ఞానం సిఈఐఆర్ తో పొగొట్టుకున్న ఫోన్లను అనతి కాలం లోనే వెతికి బాదితులకు అందజేయడం జరుగుతుంది. ఈ విషయంలో కాటారం పోలీసులు త్వరితగతిన బాధితులకు సేవలు అందించడంలో చూపెడుతున్న చొరవను ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడియాక్ట్

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

*కాటారం, మే 27, ప్రభాతవార్త*

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తామని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణాలను కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..రైతులు, డీలర్ షాప్ యాజమానులు ఎవరైనా విత్తనాలు కొనేముందు కోడ్ స్కాన్ చేసి సరిచూసుకోవాలన్నారు. లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. రానున్న వర్షాకాలం(పంటకాలం) సందర్భంగా నకిలీ విత్తనాలను అరికట్టే ఉద్దేశ్యంతో తనిఖీలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన లేదా అధిక ధరలకు విత్తనాలను అమ్మిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు రుజువైతే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా అవసరమైతే వారిపై పీడియాక్ట్‌లు నమోదు చేసి జైలుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈతనిఖీల్లో కాటారం ఎస్సై మ్యాక అభినవ్, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

**-ఉత్సాహం చూపని మహిళా పట్టభద్రులు**

*గణపురం, మే 27, ప్రభాతవార్త*



మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాన్ని భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు పరిశీలించారు. మండలంలో పట్టభద్రుల ఓట్లు 1781 ఉండగా 1325 మంది పట్టభద్రులు ఓట్లు వేశారు. 17 గ్రామ పంచాయితీలలో పురుష పట్టభద్రులు 883 ఉండగా మహిళలు 898 మంది పట్టభద్రులు ఉన్నారు. ఈ ఎన్నికల్లో మహిళ పట్టభద్రులు ఓట్లు వేసేందుకు ముందుకు రాలేకపోయారు. 839 మంది పురుష పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోగా 486 మంది మహిళా పట్ట భద్రులు ఓట్లు వేశారు. ఈ ఎన్నికలకు జెన్కో సిఇ సిద్దయ్య ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మరుగుదొడ్డి గుంతలో పడి ఎద్దు మృతి

*గణపురం, మే 27, ప్రభాతవార్త*



మండలంలోని బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన మిట్ల కుమారస్వామి కి చెందిన ఎద్దు సోమవారం మరుగుదొడ్డి గుంతలో పడి మృతి చెందింది భాధితుడు కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన అంబటి రాజు మరుగుదొడ్డి కోసం గుంత తీశాడు అందులో రింగుల వేయకపోవడంతో ఆ గుంత అలాగే ఉంది సోమవారం అటుగా వెళ్లిన ఎద్దు అందులో పడి మృతి చెందినట్లు తెలిపాడు. ఎద్దు విలువ సుమారు 55000 వేలు ఉంటుందని తెలిపాడు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేంద్ర ఆహార పౌరసరఫరాల మంత్రిత్వ శాఖ అధికారులు

*గణపురం, మే 27, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలలో అకాల వర్షంతో దెబ్బతిన్న వరి పంటలను వరి ధాన్యాన్ని పరిశీలించడానికి కేంద్ర ఆహార మరియు పౌరసరఫరాల మంత్రిత్వ శాఖ అధికారులు సోమవారం పరిశీలించారు. 15 రోజులుగా భారీ వర్షాలు కురిసి చేతికి అందే దశలో పంటను నష్టం చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ పంటలను పరిశీలించేందుకు వాసుదేవ్. సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ కేంద్ర ఆహార మరియు పౌరసరఫరాల మంత్రిత్వ శాఖ, దీప్లా నాయక్ మేనేజర్ భారత ఆహార సంస్థ, డిసిఎస్‌ఓ రాఘవేంద్ర బిఎం. కన్నెబోయిన కుమార్ యాదవ్ గణపురం సొసైటి ఛైర్మన్ తో కలిసి పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న వరి పంటలు మొలకెత్తిన వారి ధాన్యం కల్లాల వద్ద తడిసిన వరి ధాన్యం క్షుణ్ణంగా పరిశీలించి ఒక నివేదికను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది పది సంవత్సరాల ఉత్సవాలు ఏర్పాటు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు వెంకటేష్ సోమవారం విలేఖర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బహుజనుల అసంఘటిత కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ సంక్షేమ మండలి దివ్యాంగుల సంక్షేమ మండలి కళాకారుల ఐక్యవేదిక మహిళా సంక్షేమ మండలి హమాలి కార్మిక సంఘం, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదికలో తెలంగాణ దశబ్ది ఉచ్చవాలను జూన్ 2న ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ అన్నారు. సోనియమ్మ తెలంగాణ ఇచ్చి తెచ్చిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో విజయవంతం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ నాయకులు రేణిగుంట్ల సాంబయ్య, శనిరపు వెంకటేష్, అంబాల సంతోష్, బందెల రాజేందర్, బొక్క రాజు, ఎర్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఠాకూర్ శ్యాం సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన జెఎస్ఆర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలం దామెర గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు ఠాకూర్ శ్యాం సింగ్ కుమారుడు ఠాకుర్ కిషన్ సింగ్ విషపు పురుగు కుట్టి మృతి చెందిన విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జెఎస్ఆర్ మాట్లాడుతూ.. యువకుడైన కిషన్ సింగ్ విషపు పురుగు కాటుతో మృతి చెందడం బాధాకరం అని, చేతికి అందవచ్చిన కుమారుడు అర్ధంతరంగా మృతి చెందడం తీరని లోటని, వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, మాజీ సర్పంచులు ఫోరం అధ్యక్షులు భూర్గుల రామారావు, మధుకర్, మాజీ ఎంపీటీసీ లచ్చిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీకాంత్, రాకేష్, రమేష్ యాదవ్, అందాం శ్రీనివాస్, రఘోత్తం రెడ్డి, వేణు, నవీన్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఓటు హక్కు వినియోగించుకున్న చల్లా

పరకాల,మే 27, ప్రభాతవార్త



నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హన్మ కొండలోని కాకతీయ యూనివర్శిటీ న్యాయ కళాశాల భవనంలో ఓటు వేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసంతో అధికారంలోకి వచ్చిందని, అయిదారు నెలల్లో కూడా ఒక హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. వడ్లకు రూ. 500బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు మాయ మాటలు చెబుతున్నారని విమర్శించారు. మూడు రాజకీయ పార్టీల అభ్యర్థుల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి బెస్ట్ చాయిస్ అనే అభిప్రాయం పట్టభద్రుల్లో కనిపిసున్నదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న వ్యవహారశైలి, నోటిదురుసు ఇతరేతర అంశాల కారణంగా కాంగ్రెస్‌లోనే ఆయనపై తీవ్ర వ్యతిరేకత ఉందని చెప్పారు. బిజెపిలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఆ పార్టీలో అసలు అభ్యర్థిగానే గుర్తించడం లేదని, కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యే పోటీ ఉన్నట్టు కనిపిస్తున్నా అంతర్గతంగా బిఆర్ఎస్‌కే సానుకూల పరిస్థితి ఉన్నాయన్నారు.

## ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక

**-ఉదయం మందకొడిగా ప్రారంభం..**

**-సాయంత్రానికి పెరిగిన పోలింగ్**

పరకాల, మే 27, ప్రభాతవార్త




ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం పరకాలలో ప్రశాంతంగా జరిగాయి. నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణ నిమిత్తం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొత్తం 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరకాల సిఐ రవి రాజు పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా 144సెక్షన్‌ను అమలు చేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. దీంతో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, సీనియర్ నాయకులు డాక్టర్ మడికొండ శ్రీను తదితరులు ఓటింగ్ సరళిని పరిశీలించారు. పరకాల పట్టణంలో పట్టభద్రుల ఓట్లు 3346గాను 2345 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల పోలింగ్ విధానాన్ని పరకాల రెవిన్యూ డివిజన్ అధికారి పర్యవేక్షించారు. మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ పి.ప్రావీణ్య

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగగా వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య సోమవారం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతున్నదని, ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనల చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, గ్రాడ్యుయేట్ ఓటర్లు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐడి కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకుని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న హనుమకొండ జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యం లో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం ఉదయం ఓటు హక్కును హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ వినియోగించుకున్నారు.




## పర్వతగిరిలో ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక

పర్వతగిరి, మే 27, ప్రభాతవార్త



పర్వతగిరిలో ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. సోమవారం పర్వతగిరి జెడ్పి హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎలక్షన్ రెండు బూతులలో ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగిసే సరికి 138 బూతులో 950ఓట్లకు గాను 661 ఓట్లు పోలు కాగా, 139 బూతులో 845 ఓట్లు ఉండగా 639 ఓట్లు పోలయ్యాయి. 1750 ఓట్లకు గాను 1300 ఓట్లు పోలైనట్లు, 74.28శాతం పోలింగ్ నమోదు అయినట్లు సెక్టార్ ఆఫీసర్ శంకర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకన్న ఏర్పాట్లు చేశారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోరు

ప్రభాతవార్త-బాలసముద్రం:

హన్మకొండ నగరంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో పోటా పోటీగా ప్రచారం నిర్వహించిన ప్రధాన పార్టీల అభ్యర్థులు పట్టభద్రుల నుండి ఓట్లు పొందెందుకు పోలింగ్ చివరి దశ వరకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తూ ఓటింగ్ సరళిని పెంచారు. ఈ నేపథ్యంలో గెలుపు ఓటమిలపై సైతం ఓటర్లు అంచనాలు వేస్తూ చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మధ్య ప్రధాన పోటీవుంటుందని అంచనాలు వేస్తున్నారు. బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి పోటీలో ఉన్నప్పటికీ ఇటీవల ఎమ్మెల్యే ఎలక్షన్‌ల ముందు బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన రాకేష్ రెడ్డి వైపే ఓటర్లు మొగ్గుచూపినట్లు ప్రచారం కొనసాగుతున్నది. మరోవైపు ఇండిపెండెంట్ అభ్యర్థి బక్కజెడ్సన్ కాంగ్రెస్ పార్టీ(బహిష్కరణ) నేత కూడా బారిగా ఓట్లు చిల్చటంమూలంగా అది కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే అవకాశం లేకపోలేదని స్పష్టం చేస్తున్నారు. ఇలా ఎవరికి వారు అంచనాలు వేసుకుంటూ గెలుపు ఓటమిలపై లెక్కల్లో మునిగి పోతున్నారు.

## మృతులకు నివాళులర్పించిన జడ్పీ చైర్మన్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో మృతులకు జడ్పీ చైర్మన్ సుధీర్ నివాళులర్పించారు. సోమవారం కోదురుపాక రాజ్యలక్ష్మితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాడుగుల గోపి తల్లి అయిన మాడుగుల సౌందర్య మృతి చెందడంతో జడ్పీ చైర్మన్ మృతుల నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ సమ్మక్క సారక్క చైర్మన్ మాడుగుల అశోక్, గుడికందుల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముసిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### మిర్యాలగూడ డివిజన్‌లో 73.22శాతం పోలింగ్ నమోదు

*మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి సోమవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోజరిగిన ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముసిగింది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ మధ్యాహ్నానికిఊపందుకుంది. పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు గంటపాటు వేచి ఉన్నారు. సాయంత్రం 4గంటల వరకు 64.58శాతంపోలింగ్ నమోదు కాగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మొత్తం 24320 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు. వీరిలో సోమవారం 17806 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 73.22శాతం పోలింగ్ నమోదు కాగా, పురుషులు-11652 మంది, మహిళలు -6154 మంది ఓట్లు వేసినట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. పట్టణంలోని బకాల్‌వాడ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు పరిశీలించారు. అయన వెంట తహశీల్దార్ హరిబాబు, కమిషనర్ యూసూఫ్‌లున్నారు. అదే విధంగా పోలింగ్ సరళిని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు పరిశీలించారు. వారి వెంట నల్లగొండ రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్‌లున్నారు. అదే విధంగా టిడిపి కేంద్ర క్రమశిక్షణ కమిటి సభ్యులు,మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు, ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థలు ఓటుహక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా సంగారెడ్డి జిల్లా









కొండాపూర్ మండలంలో ఎంపిడిఓగా పనిచేస్తున్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన గార్లపాటి జ్యోతిలక్ష్మి తాను విద్యానభ్యసించిన నాగార్జున డిగ్రీకళాశాలలో ఎమ్మెల్సీ ఓటుహక్కును సోమవారం వినియోగించుకున్నారు. అనంతరం అమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ సరళిని పరిశీలించి కార్యకర్తలతో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ ముచ్చటించారు. అయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడమ్మడబోయిన అర్జున్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్నయాదవ్, 28వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, రాజశేఖర్, ఎంఎ సలీం, సలికంటిరెయిన్‌బాబు, నాగేశ్వర్‌రావులున్నారు. అదే విధంగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్‌యాదవ్ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అయన వెంట జంపాల అరవింద్, రాజశేఖర్, వెంకటనర్సయ్యలున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అధ్వర్యంలో సిఐలు నాగార్జున, జి.సుధాకర్, వీరబాబు,ఎస్ఐలు బండి మోహన్‌బాబుయాదవ్, నరేష్‌కుమార్, రవికుమార్‌లు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత నలుగురు నిందితులు రిమాండ్

### నిందితుల వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ముఠా నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లుమిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపారు. స్థానిక ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ ఈనెల 25న పట్టణంలోని ఈదులగూడెం వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగాపోలీసులను గమనించిన నిందితులు పత్తి విత్తనాల సంచులను వదిలిపెట్టి వెళ్లిపోయారు. దీంతో అనుమానం వచ్చి సంబంధిత వ్యవసాయాధికారులకుసమాచారం అందించామని, అధికారులు పరిశీలించి నకిలీ విత్తనాలు అని గుర్తించి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో ఏపికి చెందిన గండవల్ల శ్రీరంగను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. దీంతో నకిలి విత్తనాలలో ఉన్న నిందితులను గునుగుంట్ల వీరమణికంఠ, కోటా సాంబశివరావు, ముంద్రు మల్లిఖార్జున్‌లను వాడపల్లి చెక్‌పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన



నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడైనపెండ్యాల జగదీశ్వర్‌రావు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును చేదించిన ఒన్‌టౌన్ సిఐ సుధాకర్, ఎస్ఐ రవికుమార్, కానిస్టేబుళ్లుఎస్.వెంకటేశ్వర్లు, జి.హుస్సేన్, పి.నాగరాజు, రైటర్ ఎస్‌కె తమిజుద్దీన్, ఎన్.నర్సింహ్మలకు ఎస్‌పి చందనాదీప్తి రివార్డు ప్రకటించినట్లు తెలిపారు.

# ఘనంగా సినీ స్వరాభిషేకం

### -కళాకారుల సేవలను గుర్తు చేసుకోవడం అభినందనీయం

### -డాక్టర్ మునీర్‌మసాఅలీఖాన్

*మిర్యాలగూడ, మే 27 ప్రభాతవార్త*

ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ కళావేదిక అధ్వర్యంలో అదివారం రాత్రి సినీ స్వరాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరంమిర్యాలగూడ కళావేదిక గాయనీ గాయకులు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మసాఅలీఖాన్ మాట్లాడుతూ ఎన్టీఆర్‌జయంతి సందర్భంగా కళాకారులు సినీ నీరాజనం అర్పించడం పట్టణంలో ఇదే మొదటిసారన్నారు. కళాకారుల సేవలను గుర్తు చేసుకోవడంఅభినందనీయమన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గాయని గాయకులు ఎన్టీఆర్ నటించిన చిత్రాల నుండి పాటలు పాడారు. అనంతరండాక్టర్‌రేట్ పొందిన డాక్టర్ మునీర్‌ను నిర్వహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు, సాంకేతిక విభాగం అధ్యక్షులు రావిరాల నరేందర్, నిర్వాహకులు శ్రీనివాసచారి, కందుకూరి సుదర్శన్, ఎం.సత్యనారాయణచారి, ఏలే సత్యనారాయణ, బుర్రి వెంకటేశ్వర్లు, అబ్రహం, సరస్వతి, మౌనిక, సుజాత, సరిత, రజిత, పరమేశ్వరి, సత్యనారాయణచౌదరి, మురళి, కిషన్‌రావు, శ్రీనివాస్, రచయిత వంగాల సైదాచారి తదితరులు పాల్గొన్నారు.



# ద్రోణాచారికి విశ్వకర్మ లెజెండ్రి అవార్డు

*గోగువారిగూడెం(మిర్యాలగూడ), మే 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ



పురోహితుడు,గ్రామీణ వైద్యులు బంధనకంటి ద్రోణాచారి విశ్వకర్మలెజెండ్రి అవార్డు అందుకున్నాడు. ఈనెల 26న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కళాకేంద్రంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ న్యూఢిల్లీ,ఫౌండర్ అండ్ చైర్మన్ విశ్వనాధుల పుష్పగిరి అధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు. వివిధ రంగాల్లో పనిచేస్తూ విశ్వకర్మల సమాజసేవలందిస్తున్న రాష్ట్రంలోని 55మందికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ద్రోణాచారి మాట్లాడుతూ సమాజంలోరాణిస్తున్న కవులకు, సాహిత్యకళాకారులకు, పురోహితుల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రిపీఠాధిపతి కాత్యానేంద్ర, యాదాద్రి అలయ స్థపతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత అనందవేలుచారి, బిజెపి సీనియర్ నాయకులుతల్లోజు అచారి, చర్లపల్లి డిప్యూటి సూపరింటెండెంట్, బలగం సత్యనారాయణ, ప్రముఖ సాహిత్య కళాకారిణి దాసోజు లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ దంపతులు



*తిరుమలగిరి, మే 27, ప్రభాతవార్త:*

నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆయన సతీమణి శ్రీమతి గాదరి కమలతో కలిసి తిరుమలగిరి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 449వ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటింగ్ సరళి పరిశీలించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి, మే 27, ప్రభాతవార్త:*



నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా తిరుమలగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పోలింగ్ సరళిని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం పరిశీలించారు. ఓటింగ్ సరళి కాంగ్రెస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై. నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, సుంకర జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, అంబేద్కర్, సోమేష్, రాములు, వెంకన్న, రాముగౌడ్, తదితరులు ఉన్నారు.

# పోలింగ్ బాక్స్‌లకు భారీ భద్రత ఏర్పాటు





## ముగిసిన పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణ చేపట్టిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మే 27, ప్రభాతవార్త:**

జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. ఎన్నికల్లో 67.63శాతం పోలింగ్ జరగగా, ఇందులో 34847 మంది పురుషులు, 21881 మంది మహిళలు, ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సుల ద్వారా ఓటింగ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిపి కెమెరాల ఏర్పాటు చేసి, నూతన కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత జిల్లా ఎన్నికల అధికారి రోటరినగర్ జిల్లా పరిషత్ పాఠశాల, ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నయాబజార్ ప్రభుత్వ జూనియరన కళాశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి, పోలింగ్ అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సుల సీలింగ్, రిసెప్షన్ కేంద్రానికి తరలింపు ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుండి సీల్ చేయబడిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల ఫారాలు పోలీస్ ఎస్కార్ట్‌తో సెక్టార్ అధికారి పర్యవేక్షణతో ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి చేరుకున్నాయి. రిసెప్షన్ కేంద్రానికి చేరుకున్న పోలింగ్ సామాగ్రిని, రిసెప్షన్ కేంద్ర సిబ్బంది సరిచూసుకొని, పోలీస్ ఎస్కార్ట్‌తో భద్రత నడుమ తెలంగాణ ఆర్టీసీ బస్సులలో నల్గొండలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు రవాణా చేయబడతాయని ఆయన అన్నారు. జూన్ 5న నల్గొండలో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.



## పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే27 – ప్రభాతవార్త:**

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ సరళిని కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. టేకుల పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు(251, 252) లను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో కల్పించిన సదుపాయాలను పరిశీలించి, అక్కడి ఓటర్లతో మాట్లాడారు. ప్రత్యక్షంగా పోలింగ్ సరళిని గమనించిన కలెక్టర్ పోలింగ్ నమోదుపై వివరాలను స్థానిక అధికారుల నుంచి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది భోజన, వసతి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పొరపాట్లకు అస్కారం లేకుండా పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, పటిష్ట భద్రతతో బ్యాలెట్ పెట్టెల రవాణా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్

**ఖమ్మం, మే 27, ప్రభాతవార్త:**



లోక్‌సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని భారత ఎన్నికల కమీషనర్ రాజీవ్‌కుమార్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల కమీషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమీషనర్లు గ్యానేష్‌కుమార్, డా.సుక్‌భీర్‌సింగ్ నందులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా ఖమ్మం నూతన కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల కమీషనర్ మాట్లాడుతూ జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని, ప్రతి ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు ప్రత్యేక కౌంటింగన హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్‌కు ఇవిఎం యంత్రాల తరలింపుకు అవసరమైన మేర సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వివి ప్యాట్ లెక్కింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బృందాలను నియమించాలని అన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జెడ్పి సిఈవో వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఆర్అండ్‌బి ఇఇ శ్యామ్ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మే 27 – ప్రభాతవార్త:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా పలు పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పరిశీ లించారు. రామచంద్ర హైస్కూల్, పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి స్కూల్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అక్కడ పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ జరుగుతోందని అన్నారు.



## రూ.1.23 కోట్ల విలువైన 492 కేజీల గంజాయి పట్టివేత



### - సినీ ఫక్కీలో పట్టుకున్న కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు
### - ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మే 27 – ప్రభాతవార్త:**

విశ్వసనీయ సేమాచారం మేరకు కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై పురుషోత్తం తన సిబ్బందితో కలిసి పాత డిపో రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా సుమారు మద్యాహ్నం 2 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు అశోక్ లేలాండ్ డీసీఎం వ్యాన్ ఎంహెచ్ 20 ఈఎల్ 5732లో క్యాబిన్ వెనుక భాగానికి సమాంతరంగా అనుమానం కలగకుండా ప్రత్యేకంగా మరొక అరను తయారు చేసి అందులో ప్రభుత్వ నిషేదిత గంజాయి ప్యాకెట్లను అమర్చి రవాణా చేస్తుండగా వారిని పట్టుకోవడం జరిగింది. వ్యాన్‌లో నిషేదిత గంజాయిని గుర్తించిన అనంతరం బయటకు తీసి తూకం వేయగా 492 కేజీలు ఉన్నట్లు తేలింది. దీని విలువ సుమారుగా రూ.1,23,00,000 ఉంటుంది. జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి త్రీటౌన్ పోలీసులు ఇట్టి గంజాయిని పట్టుకోవడం జరిగిందని త్రీటౌన్ పోలీసులు ఈ గంజాయిని పట్టుకోవడం జరిగిందని త్రీటౌన్ సీఐ శివప్రసాద్ వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర జిల్లా అహ్మద్‌నగర్ జిల్లా నాగర్ మండల్ ఆలంగర్ ఏరియాకు చెందిన శుభమ్ శరత్ బండారి, అంజత్ అబ్దుల్‌షేక్‌లు ఏపీలోని సీలేరు వద్ద రాజు అనే వ్యక్తి ఇంటి నుంచి గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర షోలాపూర్‌కు చెందిన యోగేష్ వద్దకు తీసుకెళ్తుండగా కొత్తగూడెం పోలీసులు పట్టుకున్నారు.

ఇద్దరు నింధితులకి సోలార్‌పూర్‌కు చెందిన యోగేష్ డబ్బులు ఇచ్చి గంజాయిని తీసుకొని రమ్మని చెప్పగా వీరు గంజాయిని వ్యాన్‌లో తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. గంజాయిని విక్రయించిన రాజు, కొనుగోలు చేయడానికి ప్రయతిననంచిన యోగేష్, రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నింధితులను చాకచక్యంగా పట్టుకున్న త్రీటౌన్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అధికారులు, సిబ్బందిని ఎస్పీ రోహిత్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.


# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న పోలింగ్

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా









**జనగామ టౌన్, మే 27 ప్రభాతవార్త :** జిల్లాలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సందడిగా ఓటర్ల ఓటింగ్ పర్వం నెలకొంది. పట్టభద్రుల ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగ పట్టభద్రుల ఓటర్లు కూడా తమ ఓటును సద్వినియోగం చేసుకుంటున్నారని, ఓటర్లలో చైతన్యం పెరిగిందని, ఓటు వేసేందుకు ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా, పురుష ఓటర్లు క్యూలైన్లో బారులు తీరి తమ ఓటును ఉపయోగించు కుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## ఓటరుకు ఓటే వజ్రాయుధం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు,మే 27,ప్రభాతవార్త**

ఓటరుకు ఓటు హక్కే వజ్రాయుధం లాంటిదని,బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సోమవారం వరంగల్ నల్గొండ,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అస్తిత్వానికి ప్రతీక ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు వున్నది ఒక వ్యవస్థకు రపజా ప్రతినిధి ఎంత అవసరమో,ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా,రాజకీయ తంతుగా భావిస్తున్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలి,సమాజం పురోగతి సాధించాలంటే ఓటు ముఖ్యము అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి.అని కోరారు.ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్,నాయకులు ధరావత్ జమున సోమన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**గణపురం, మే 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సోమవారం పరిశీలించారు. పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 17 గ్రామ పంచాయితీలకు చెందిన పట్టభద్రులు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఓట్లు వేయవలసి ఉంది ఈ క్రమంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టభద్రులను ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మంగీలాల్ ఎంపిడివో భాస్కర్ తహసిల్దార్ మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వల్బాపూర్‌లో ప్రమాదం అంచున వాటర్ ట్యాంక్

### కనిపించని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు.. పత్తాలేనే ప్రత్యేక అధికారి

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామంలో ప్రమాదం అంచున నీటి ట్యాంకు వివరాలను వెళితే వల్బపూర్ గ్రామంలో వాటర్ ట్యాంక్ నుండి మిషన్ భగీరథ నీళ్ల కారడమే కాకుండ వాటర్ ట్యాంకు నుండి కిందకు నీళ్ల కారి గుంతలుగా ఏర్పడిందాని, నీళ్ల నిలవడం వల్ల ట్యాంకుకే ప్రమాదం వాటిల్లుచున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాటర్ ట్యాంక్ ఇంత ప్రమాదం జరుగుచున్న ప్రభుత్వ అధికారులు స్పెషలాఫీసర్లు గాని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చూడకుండా నిర్లక్ష్య వైఖరి చేయడం వల్ల నీటి ట్యాంకు కూలిపోయే దశలో ఉన్నదని ఒకవేళ ప్రమాదం జరుగుతే పెద్ద సమస్య అయ్యే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్‌ల పదవి ముగియడంతో గ్రామాలలో స్పెషలాఫీసర్ల పనితీరు అంతంత మాత్రానే ఉన్నదని కనీసం గ్రామాలలో సమస్యలపై దృష్టి సారించాక పంచాయతీ కార్యాలయం వైపు అడుగులు వేసే పాపాన పోలేదని ఈ సందర్భంగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అలాగే కొన్ని గ్రామాల్లో వాటర్ ట్యాంక్ విషయంపై వల్బాపూర్ సమస్య మాదిరిగా కొన్ని గ్రామాల్లో ఇదే సమస్య ఉందని, మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా ఉందని స్పెషలాఫీసర్ల పనితీరు బాగాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే ట్యాంక్‌ను మరమ్మత్తులను చేపట్టలని గ్రామస్తులు పత్రిక ద్వారా ఆరోపణ చేస్తున్నారు.







# లూజ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దు

### జిల్లా వ్యవసాయ అధికారులు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**

తెల్ల సంచుల్లో ఉన్న లూస్ విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారులు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ముత్తారం, విశ్వనాథ కాలనీ, మాణిక్యపూర్, వంగర, గట్ల నర్సింగాపూర్, మల్లారం, రసూల్ పల్లి, వీర్లగడ్డ తండా, గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి అఫ్జల్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారులు అయినా వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ అధికారులచే గుర్తింపు పొందిన లైసెన్సు కలిగిన డీలర్ల విత్తనాలు కొనుగోలు చేయాలి, కొనుగోలు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి, సీల్డ్ కలిగిన విత్తన ప్యాకెట్లు మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు రసీదు విత్తనాల ప్యాకెట్లుఉ పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలని రైతులకు తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ప్రశాంత్, నాగరాజు, సిస్టర్ లైట్ ఆశాదీప్, కమలహాసన్, బిందు, పంచాయతీ సెక్రెటరీలు అయిన సంపత్, వినయ్, వెంకటేషన, శ్రీనాధన, రాజకుమార్, శ్రీనివాస్, సదానందం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణ

### – జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించినట్లు తెలిపారు. సోమవారం వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్‌రూమ్‌లో వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల పోలింగ్ సరళిని అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన కార్యకర్తలకు ధన్యవాదాలు

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**ఆత్మకూరు,మే27,ప్రభాతవార్త**

వరంగల్,నల్గొండ,ఖమ్మం పట్టభద్రుల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపుకోసం పని చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పార్టీ కార్యకార్తలను కలిసి ధర్మారెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా కార్యకర్తల ఉత్సాహం చూసి తనకు సంతోషం వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ధర్మారెడ్డి వెంట మండల అధ్యక్షుడు, సంజీవరెడ్డి, నాయకులు రవియాదవ్, కుమారస్వామీ, ప్రవీణ్‌రెడ్డి, నత్తి కారుణకర్, ఎండి అంకుస్,బాషబోయిన సాగర్,తదితరులు ఉన్నారు.

## ప్రశాతంగా పట్టభద్రుల పోలింగ్

**ఆత్మకూరు,మే27ప్రభాతవార్త**

వరంగల్,నల్గొండ,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాతంగా ముగిసింది,ఈసందర్భంగా పట్టభద్రులు ఉత్సాహంగా తమ ఓటును వినియోగించుకున్నారు.కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్,పరకాల ఏసిపి కిషోర్‌కుమార్, పరిశీలించారు. మండల వ్యాప్తంగా 78.6 పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**వరంగల్ కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త :**
వరంగల్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం సందర్శించారు. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా వరంగల్ ఏవివి డిగ్రీ, పిజి కాలేజ్‌లో ఏర్పాటు చేసిన ఆరు పోలింగ్ కేంద్రాలలో కల్పించిన వసతులను పరిశీలించారు. ఓటర్ల సరళి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్ల గురించి అధికారులను పోలీసులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.





## నాళాల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీ.. బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే







**వరంగల్ కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త :**
నాళాల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తిచేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయి తనిఖీల్లో భాగంగా సోమవారం కమీషనర్ పోతన రోడ్డు ప్రాంతం, బల్దియా ఇండోర్ స్టేడియం వెనుక వైపు ప్రాంతం, మ్యూజికల్ గార్డెన్ వైపు గల నాళాను కమిషనర్ పరిశీలించారు. వర్షాకాలం నేపధ్యంలో పూడిక తీత పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని పాలెం పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు అభివృద్ధి పనులు కొనసాగుతున్న తీరును హెడ్ మాస్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు ప్రారంభంలోపు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని హెడ్ మాస్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజయ్య, డిఈ రవికుమార్, ఏఈ రాగి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఖరీఫ్ పనులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో అక్కడక్కడ రైతులు కరెంటు బావుల క్రింద ఈ రకం పంటలను వేశారు. అదేవిధంగా మరికొంత మంది రైతులు ముందస్తు వర్షాలు కురియడంతో వరి పొలాలను దుక్కులు చేస్తున్నారు. ఇదిలా ఉంటే రబిలో వేసిన వరి పంట ఇంకా చేతికి రావాల్సి ఉంది. వచ్చి పోయే వర్షాల కారణంగా పంట పొలాల్లోకి వరి కొత యంత్రాలు పోవడం కష్టతరంగా మారింది. ఇక పోతే కాల్లాల వద్ద రాశులుగా పోసిన కుప్పలు, మార్కెట్లో పోసిన ధాన్యం కుప్పలు వచ్చిపోయే అకాల వర్షాలకు తడుస్తూనే ఉన్నాయి. అకాల వర్షాలతో ఒక పక్క ఉక్కిరి బిక్కిరి అవుతున్న రైతు అదునుకు వర్షాలు పడుతుండటంతో ఖరీఫ్ పనులకు శ్రీకారం చుట్టి తమ భూములను చదును చేస్తూ పత్తి విత్తనాలు సైతం నాటుతున్నారు. మరికొంత మంది మిర్చి నారు పోయడానికి సిద్దమవుతున్నారు. డివిజన్‌లో సుమారు రెండులక్షల 50వేల ఎకరాలలో రకరకాల పంటలను సాగు చేస్తుంటారు. ముఖ్యంగా పాఖాల సరస్సు క్రింద అధికారంకగా 18వేల ఎకరాల్లో వరిపంట సాగు, మరో 10 నుంచి 15వేల ఎకరాల్లో అనాధికారంగా వరిపంట సాగవుతుంది. అదేవిధంగా మాదన్నపేట, రంగాయచెరువు ఆయకట్టు క్రింద కూడా వేల ఎకరాల్లో వరిపంట సాగవుతోంది. అదేవిధంగా పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలతో పాటు కొద్దోగొప్పో వేరుశనగ, పసుపు పంటలను సైతం సాగు చేస్తుంటారు. ప్రధానంగా ఉన్న ఈ మూడు చెరువులతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న చిన్నపాటి చెరువుల క్రింద సైతం వరి పంటలు సాగు చేస్తుంటారు.

అయితే చిన్నపాటి చెరువులు, కుంటలు మాత్రం రెండుసారి నిండితేనే పంటలు చేతికొస్తాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి రైతులు చీడ పీడలతో పాటు ఈదర గాలులు, వడగండ్ల వర్షాలతో నష్టపోతూనే ఉన్నారు. భూమిని నమ్ముకున్న రైతు నష్టం వచ్చినప్పటికి తన ప్రధాన వృత్తి వ్యవసాయాన్ని మాత్రం నష్టం వచ్చిన వదులుకోవడం లేదు. దీనికి తోడు ప్రతి సంవత్సరం లాగే నకిలీ ఎరువులు, పురుగుల మందులు, నకిలీ విత్తనాలతో సతమతం అవుతూనే ఉన్నారు. రైతులను ఆదుకోవడానికి వ్యవసాయ శాఖ ముందస్తుగా ప్రణాళికలు సిద్దం చేయాల్సి ఉండగా అలాంటి చర్యలు కానరావడం లేదు. వేసవిలో గ్రామాల్లో రైతుసదస్సులు నిర్వహించి రైతులకు భూముల పట్ల అవగాహన కల్పించి భూసార పరీక్షలు చేయాల్సి ఉండేది.

హడావుడిగా వ్యవసాయ పనులు సాగుతుండటంతో వ్యవసాయ అధికారులు సైతం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. అదేవిధంగా నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులను ముందస్తుగా ఆదుకోవాల్సిన అధికారులు విత్తన షాపులలో నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుకున్నారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది రైతుల భూముల వద్దకు పోయి భూసార పరీక్షల కోసం షాంపిల్స్ సేకరించాల్సిన అవసరం ఉంటుంది. అదేవిధంగా ఎలాంటి భూమిలో రైతులు ఎలాంటి ఎరువు వాడాలి ఎలాంటి పంటలను సాగు చేసుకోవాలనే సాంకేతిక అంశాలను రైతులకు చెప్పాల్సి ఉంటుంది.

డివిజన్‌లో ఇలాంటి పరిస్థితులు కానరావడం లేదు. కాలానికి అనుగుణంగా రైతుకు తమకు నచ్చిన విధంగా వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారే తప్పా ఒక ప్రణాళిక బద్దమైన కార్యచరణ మాత్రం వ్యవసాయ రంగంలో కానరావడం లేదనే చెప్పవచ్చు. అవగాహన లేక రైతులు ఎంతో ఆర్థికంగా నష్టపోతుంటే తగిన సలహాలు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖ మాత్రం పట్టిపట్టనట్లు ఉంటుందనే విమర్శలు వస్తున్నాయి. రైతు తనకు నచ్చినవిత్తనాన్నే ఎన్నుకోవడం తనకు నచ్చినట్లు విత్తన శుద్ధి చేయడం, తనకు నచ్చిన పంటలను వేసేటటువంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. మిర్చిపంట సాగుకు పేరుపొందిన నర్సంపేట డివిజన్‌లో సుగంద ద్రవ్యాల పంటలకు సంబందించిన సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకు హర్టికల్చర్ శాఖ అధికారులతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. సుగుంద ద్రవ్యాలైన పసుపు, మిర్చి పంటలతో పాటు పండ్లతోటలపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

అలాంటి శాఖలో తగిన సిబ్బంది లేక డివిజన్ వ్యాప్తంగా ఒకే అధికారి ఉండటం వల్ల రైతులకు సుగుంద ద్రవ్యాల పంటలపై ఎలాంటి అవగాహన కల్పించని పరిస్థితులు నెలకొన్నాయి. నర్సంపేట డివిజన్‌కు ఉద్యానవన శాఖ అధికారి ఉన్నాడో లేడో అనే సందిగ్దం కూడా రైతుల్లో నెలకొంది. నిత్యం రైతుల వద్దకు పోయి సలహాలు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖతో పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన పట్టుపరిశ్రమ, పాడిపరిశ్రమలను సైతం ప్రోత్సహించాల్సిన అధికారులు ఎక్కడ కనిపించడం లేదనే విమర్శలు కనిపిస్తున్నాయి. మండలాల్లో మూడు నెలలకు ఒక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరై ముఖ్యంగా వ్యవసాయ ఉద్యానవన శాఖకు సంబందించిన అంశాల పట్ల ప్రజలకు కల్పించాల్సిన అధికారులు సమావేశాలకు నామమాత్రంగా హాజరై పోతుంటారు. అసలే రైతులు వ్యవసాయంలో నష్టాల్లో కూరుకుపోతుంటే అధికారుల పనితీరు రైతులకు ఏకోష ఉపయోపగడటం లేదనే విమర్శలు ఉన్నాయి. వచ్చే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులు అప్రమత్తమై రైతులకు సరైన సమయంలో సరైన సలహాలు సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పలు పార్టీల వ్యవసాయ, రైతు కూలీ సంఘాల నాయకులు కోరుతున్నారు.




## నాయకులకు మాజీ ఎమ్మెల్యే చల్లా సూచన



**నడికూడ, ప్రభాతవార్త:**
వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా నడికూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కలిసి ఓటింగ్ సరళిపై సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న 7 గురిపై కేసు నమోదు, వాహనాలు సీజ్



**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ మండలం ధర్మారం గ్రామ శివారులోని గార్ల చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న ఏడుగురిపై పరకాల పోలీసులు కేసు నమోదు చేసి జేసిపి, ట్రాక్టర్లను సీజ్ చేశారు. జేసిపి డ్రైవర్ పగిడోజు శ్రీను(పంబాపూర్, భూపాలపల్లి), ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్. నక్క ఎర్రన్న (ధర్మారం), ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ బోయిన మల్లేష్(ధర్మారం), బుస బన్నీ డ్రైవర్(కంఠాత్మకూర్)ఆకుల రాజమహేందర్(ధర్మారం)పంబాల రాజు (కంఠాత్మకూర్) ఆకుల రాజమహేందర్‌లపై కేసు నమోదు చేసినట్టు సీఐ రవిరాజు తెలిపారు.

## నడికూడలో ప్రశాంతంగా జరిగిన పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో జరిగిన వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ఉదయం 8 గంటల నుండి ప్రశాంతంగా జరిగాయి. మండలంలో పట్టబద్రుల మొత్తం ఓట్లు 1953 కాగా అందులో 1411 పట్టబద్రులు వారి ఓటును వినియోగించుకున్నారు. మండలంలో పోలీంగ్ 73శాతం నమోదయినట్టు అధికారులు తెలిపారు.

# ఓటుహక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

రఘునాథపల్లి, మే 27 (ప్రభాతవార్త) :



వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా రఘునాథపల్లి మండలంలో లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. లింగాలఘణపురం జడ్పీటీసీ, రాష్ట్ర యువజన నాయకులు గుడి వంశీధర్‌రెడ్డి స్వగ్రామం రఘునాథపల్లి మండలంలోని మాదారం గ్రామం కావడంతో ఆయన రఘునాథపల్లి మండలకేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# పాలకుర్తిలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక

పాలకుర్తి, మే 27 (ప్రభాతవార్త) :



పాలకుర్తి నియోజకవర్గకేంద్రమైన పాలకుర్తిలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు భారీగా తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కేంద్రం వద్ద పాలకుర్తి తహసీల్దార్ వెంకటేశం, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్ సందర్శించి పర్యవేక్షించారు.

# నేటినుంచి మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్

ఎడ్యుకేషన్ కేయూ, మే 27 (ప్రభాతవార్త) :

రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లీష్ అధ్యాపకులకు మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఈనెల 28నుంచి (మంగళవారం) నిర్వహిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభ సమావేశం 28వ తేదీ ఉదయం విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో ఉదయం 11గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఎఎస్ విచ్చేస్తారని, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, భౌతికశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య సి.జె.శ్రీలత, రసాయనశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య టి.సవితాజ్యోత్స్న, ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ దీపా జ్యోతి వ్యవహరిస్తారని, ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి 47మంది గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లీష్ పాఠ్యాంశాల అధ్యాపకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# క్షేమంగా ఇంటికి చేరిన కేయూ ఉద్యోగి

ఎడ్యుకేషన్ కేయూ, మే 27 (ప్రభాతవార్త) :

కాకతీయ యూనివర్సిటీలో బోధనేతర ఉద్యోగిగా పనిచేస్తున్న కె.రామచంద్రరావు సోమవారం సాయంత్రం క్షేమంగా తన ఇంటికి చేరారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మా నాన్న ఆచూకి కోసం సహాయం చేసిన ప్రతీ ఒక్కరికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నామని, ముఖ్యంగా "వార్త" పత్రికకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని వారు తెలిపారు.

# దుమ్ముగూడెంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

దుమ్ముగూడెం మండలంలోని ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా జరిగింది. దుమ్ముగూడెం గ్రామంలోని పోలింగ్ బూత్ నెంబర్ 229లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ అధికారులు నిర్వహించారు. దుమ్ముగూడెం మండలంలోని పట్టభద్రుల ఓటర్లు 1010 మంది ఓటర్లు ఉండగా అందులో 696 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 390, స్త్రీలు 306 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో పోలింగ్ స్టేషన్ వద్ద గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు దుమ్ముగూడెం తహసీల్దార్ చంద్రశేఖర్ విలేకర్లకు తెలిపారు.

# పోలింగ్ బూత్ ఏజెంట్‌గా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



దుమ్ముగూడెం గ్రామంలో సోమవారం జరిగిన ఉమ్మడి ఖమ్మం, నల్గొండ వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలసందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్న ఏజెంట్‌గా మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఏజెంట్‌గా అవతారమెత్తారు. దుమ్ముగూడెం గ్రామంలో 229 పోలింగ్ బూత్‌లో పొదెం వీరయ్య ఏజెంట్‌గా ఉన్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆయన ఉత్సాహాన్ని నింపారు. మూడు సార్లు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా పనిచేసి ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ తరుపున బూత్ ఏజెంట్‌గా బాధ్యతలు చేపట్టడంతో కొందరు విస్మయాన్ని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం కాంగ్రెస్ పార్టీలో వీరవిధేయుడుగా పనిచేసిన పొదెం వీరయ్య ఏజెంట్‌గా బాధ్యతలు చేపట్టడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు.

# ఘనంగా జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



భారతదేశ ప్రథమ ప్రధాని, భారతరత్న పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ 60వ వర్ధంతిని సోమవారం దుమ్ముగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న జవహార్‌లాల్ నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, మాజీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావులు మాట్లాడుతూ .. భారతదేశ స్వాతంత్ర్యం పోరాటంలో కీలక భూమిని పోషించి భారతదేశ మొట్టమొదట ప్రధానిగా నెహ్రూ దేశానికి ఎనలేని సేవలు చేశారని, 17 సంవత్సరాలు ప్రధానిగా భారతదేశంలో దేశ ప్రజలకు సేవలు చేసి దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, కుంజా శ్రీనివాస్, పూజారి సూర్యచంద్రరావు, కనుబుద్ది దేవా, గద్దం బాలాజీ, డింగి సందీప్‌రెడ్డి, కెల్లా శేఖర్, లంకా రాంప్రసాద్, పూజారి రాజేష్, మట్టా శేఖర్, పాయం వెంకటేష్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం మొరంపల్లి బంజర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అశ్వాపురం మండలంలోని పాములపల్లి గ్రామానికి చెందిన కుంజా రాజశేఖర్(32) ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో మొరంపల్లి బంజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని డివైడర్ను అదుపుతు తప్పి ఢీ కొట్టడంతో కింద పడిపోయాడు. ఈ క్రమంలో మణుగూరు నుంచి పాల్వంచ వెళ్తున్న ఇసుక లారీ టిఎస్29టి3789 లారీ



అతనిపై నుంచి లారి టైర్లు ఎక్కి దూసుకుపోవడంతో అక్కడికక్కడే రాజశేఖర్ మృతి చెందాడు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి హుటా హుటిన చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనం, లారీని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ టౌన్, మే 27 (ప్రభాతవార్త) :



జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోమవారం పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాలలోని పోలింగ్ బూత్ నెంబర్ 11లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డితో పాటు కౌన్సిలర్ వాంకుడోతు అనిత తదితరపట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# మండలంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

తరిగొప్పుల, మే 27 (ప్రభాతవార్త) :



తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ఉదయం 8గంటలకు ప్రారంభమై సాయంత్రం 4గంటలకు ముగిసింది. మండలంలో మొత్తం 558పట్టభద్రులు ఉండగా 444మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు 79శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ కిష్టయ్య తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు నడుమ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

రఘునాథపల్లి, మే 27 (ప్రభాతవార్త) :

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అందులో భాగంగా మండలంలో మొత్తం 1821గ్రాడ్యుయేట్ ఓట్లు ఉండగా అందులో 1450ఓట్లు పోలయ్యాయి. మొత్తం పోలింగ్‌శాతం 79.62గా నమోదు అయినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పురం యుగంధర్ తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు అత్యధికంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ జరుగుతున్న సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రత ఏర్పాటుచేశారు.



# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందాం

*నర్సంపేట, మే 27, ప్రభాతవార్త*

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్, విజిలెన్స్ కమిటీ మెంబర్లు బెజ్జంకి ప్రభాకర్, నాగెల్లి సారంగం, ఈ వెంకన్నలు అన్నారు. సోమవారం పట్టణంలో గల ప్లాస్టిక్‌హోల్ సేల్ షాపుల వ్యాపారులకు 120 మైక్రన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను, సంచులను అమ్మకూడదని 2023 జనవరి 1 రోజు నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేదించాయని ఒక వేళ అమ్మితే జరిమానాలు శిక్షలు ఉంటాయి అవగాహన కల్పించారు. మున్సిపల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కాలుష్య నియంత్రన అదికారుల



ద్వారా మా సంస్థ కలిసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్లాస్లిక్ వలన జల కాలుష్యం, వాయుకాలుష్యం, జరిగి సముద్ర జీవాలు భూమిపైన నివసించే జీవాలు నశించడం జరుగుతున్నదని మానవులకు క్యాన్సర్లతో పాటు రకరకాల గుండె జబ్బులు, చర్మవ్యాదులు, భూమిపై పొరలలో ఇవి ఇరుక్కొని నీరు ఇంకి పోకుండా, కాలువలకు అడ్డొస్తూ వరదలు రావడం భూగర్భ జలాలు అడుగంటి పోవడం జరుగుతున్నందున ఈ నిషేదం విధించడం జరిగిందని అందరు తెలుసుకొని ఈ నిషేదానికి సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ సంచులతో పాటు వాడిపారేసే ప్లాక్టిక్ వస్తువులు, గ్లాసులు, ఐస్‌క్రీమ్ కప్పులు, స్ట్రార్లు, ప్లేట్స్, ఎయిర్‌బ్యాగ్స్, జెండాలు, బెలూన్ స్టిక్స్ ధర్మకోల్ గాజులు, చాకులు, ఫోర్క్స్ స్ట్రాలు, ట్రేలు, స్వీటు బాక్సులు ఇన్విటేషన్ కార్డులు, సిగిరేట్ ప్యాకట్స్ చుట్టూ ప్లాస్టిక్ ఫిల్ములు, బ్యానర్లు, స్టీరక్స్ మొదలైన వాటిని నిషేదించడం జరిగింది. కాబట్టి ఇట్టి వస్తువులు కొనడం అమ్మడం నిల్వ ఉంచుకోవడం నిషేదించడం జరిగిందన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## గీత కార్పొరేషన్‌కు చైర్మన్‌ను వెంటనే నియమించాలి

*నర్సంపేట, మే 27, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామానికి చెందిన కత్తి విక్రమ్‌గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు క్రిందపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ విక్రమ్‌గౌడ్‌ను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్పొరేషన్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చైర్మన్‌తో పాటు పూర్తి కమిటీని నియమించాలన్నారు. ఎక్సైజ్ శాఖ, బీసీ కార్పొరేషన్ నుండి ఎక్స్‌గ్రేషియా, హాస్పిటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయడం జరుగుతుందన్నారు. గత ఆరు నెలలుగా గాయపడిన, చనిపోయిన గీతకర్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్ నుండి గత తెలుగుదేశం ప్రభుత్వంలో మాదిరిగా గీత కార్మికులకు రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా కల్లు గీత కార్పొరేషన్‌కు 500 కోట్లు నిధులు కేటాయించాలని,పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే మంజూరు చేయాలని రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. విక్రమ్‌గౌడ్‌ను పరామర్శించిన వారిలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, లక్నెపల్లి గౌడ సంఘం అధ్యక్షులు మర్ద సురేష్‌గౌడ్, మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు గొడిశాల అశోక్‌గౌడ్, కత్తి కిరణ్‌గౌడ్, గుండెబోయిన కిరణ్‌సాగర్‌గౌడ్, గొట్టెపర్తి రమేష్‌గౌడ్, మచ్చిక రాజుకుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల పోలింగ్

**-నర్సంపేటలో 72.68శాతం పోలింగ్**

*నర్సంపేట, మే 27, ప్రభాతవార్త*

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది.నర్సంపేట డివిజన్‌లోని 6 మండలాల్లో 72.68శాతం పోలింగ్ నమోదు అయింది.నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 13,797 ఉండగా 10,071 పోలయ్యాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాలను బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.




## నిమిషం ఆలస్యం..అనుమతి నిరాకరణ

*చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త*



సమయం గడిచి నిమిషం కావడంతో ఓటర్లను పోలింగ్ కేంద్రంలోకి రాకుండా అధికారులు ఆపి ఎన్నికల నియమాలు కచ్చితంగా పాటించగా ఓటరు ప్రాధేయపడిన దృశ్యాలు చెన్నారావుపేట మండల కేంద్రంలో సోమవారం కనిపించాయి.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియ సోమవారం కొనసాగింది.మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో అధికారులు రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ కొనసాగింది.సాయంత్రం నాలుగు కావడంతో అధికారులు ఎవర్ని అనుమతించలేదు.కాగా జనగామ జిల్లా కేంద్రంలో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఓ మహిళా ఓటరు పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుంది.అప్పటికే ఒక నిమిషం ఆలస్యం కావడంతో అక్కడే ఉన్న తాసీల్దార్ ఫణి కుమార్, ఎస్ఐ అరుణ్‌లు ఆమెను ఓటు వేసేందుకు అనుమతి ఇవ్వలేదు.అక్కడే ప్రాధేయపడిన సమయం గడిచిపోయిందని చెప్పడంతో అంత దూరం నుండి వచ్చిన ఓటు వేయలేక పోయానని నిరాశతో వెళ్లిపోయింది.

## దుగ్గొండిలో 73శాతం పోలింగ్ నమోదు

*దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త*



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా దుగ్గొండి మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని రెండు పోలింగ్ బూతులలో ఉదయం 8 గంటల నుండే పట్టభద్రులు అయిన ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. పట్టభద్రులు అయిన మహిళలు చంటి పిల్లలతో పాటు పోలింగ్ బూత్‌కు వచ్చి తమ ఓటును నమోదు చేసుకున్నారు.పట్టభద్రులు ప్రశాంత వాతావరణంలో బారులు తీరి ఉండి ఎండ వేడిలో కూడా క్యూలైన్లో నిల్చోని ఓటు వేశారు.మండలంలోని 73శాతం పోలింగ్ నమోదు కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలింగ్ సిబ్బంది,పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి పోలింగ్ బూతులను పరిశీలించారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

*చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త*




ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది.ఇందుకోసం అధికారులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఉదయం 8గంటలకు మొదలైన ఎన్నికల ఓటింగ్ కోసం పట్టభద్రులు, యువకులు,



విద్యావేత్తలు ఓటింగ్ కోసం ఎంతో ఆసక్తిగా తరలివచ్చారు.పోలింగ్ కేంద్రంలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించకున్నారు. సాయంత్రం 4గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది.కాగా మండలంలో 1704ఓటర్లు ఉండగా 1225 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 71.8 ఓటింగ్ శాతం నమోదైనట్లు తాసీల్దార్ ఫణి కుమార్ తెలిపారు. కాగా ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.అలాగే వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పోలింగ్ కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త*



మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు మరియు గ్రామస్తులు కలిసి 55వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి సోమవారం అందించారు.మండలంలోని అక్కల్‌చెడ గ్రామం కట్టయ్యపల్లెకు చెందిన దుడ్డే శోభన్ ఆలో డ్రైవర్ అనారోగ్యంతో ఇటీవలే అకాల మరణం చెందారు.సోమవారం బాధిత కుటుంబానికి మిత్రులు మరియు గ్రామస్తులు కలిసి 55వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు కంది మాధవరెడ్డి, గోడిశాల మల్లయ్య, నాంపల్లి సంపత్, మంకు కర్ణాకర్ రెడ్డి, వలస శ్యామ్, చిట్టే రవి, ననుమస రమేష్, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాన్ని వెలికితీసేందుకు శిక్షణ శిబిరాలు

*భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త*

పిల్లలలో క్రీడా నైపుణ్యంను వెలికితీయటం కోసం సింగరేణి సంస్థ ప్రతి ఏటా వేసవికాలంలో శిక్షణ శిభిరాలను నిర్వహిస్తుందని భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి అజ్మీర తూకారాం అన్నారు. పట్టణంలోని కృష్ణాకాలనీ యందు గల బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం వేసవి కాల క్రీడల శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరైన అజ్మీర తూకారాం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతి



సంవత్సరం స్థానిక ఉద్యోగుల పిల్లలకు అనేక రకాల ఆటలలో ప్రావీణ్యం పొందుటకు, నైపుణ్యంను మెరుగుపరచుటకు ఇలాంటి వేసవి కాల శిక్షణ శిభిరాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివైపీఎం బోడ శ్యాంప్రసాద్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కోచ్‌లు శ్రీనివాసరెడ్డి, శరత్, రిషి, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా మేకల చంద్రయ్య

*భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త*

భూపాలపల్లి ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా మేకల చంద్రయ్య ఎన్నికయ్యారు. పట్టణంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా మేకల చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కౌటం సురేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అన్వర్‌పాష, సహాయ కార్యదర్శిగా ఈ రమేష్, కోశాధికారిగా తిరుపతిరావు ఎన్నికయ్యారు.

## అవినీతికి నిలయమైన పోలీస్ ఠానా

*టేకుమట్ల, మే 27, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల మండలంకు చెందిన పోలీస్ స్టేషన్ అవినీతికి నిలయమైనట్లు ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన జంగిలి రాజేశ్వరరావు అనే రైతు తన పట్టా భూమి సర్వే నెంబర్ 374/ఎ, విస్తీరణ 2.05 ఎకరాల వ్యవసాయ భూమిలో తన అనుమతి లేకుండా, ఏలాంటి అగ్రిమెంట్ చేసుకోకుండా పెద్దపల్లి మండలం, జిల్లా రాఘవపూర్ గ్రామానికి చెందిన ఇసుక కాంట్రాక్టర్ అవినాష్, రైతు వ్యవసాయ భూముల్లో సుమారు 5 పెట్ల లోతుతో లారీల ద్వారా ఇసుక ట్రాన్స్పోర్ట్ చేసుకున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమాచారం వెను వెంటనే స్థానిక పోలీస్ స్టేష్ల ఫిర్యాదు చేసినారు. 23.04.2024 నా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు. స్థానిక ఎస్సైని పలుమార్లు సంప్రదించగా కేసు నమోదు చేయకుండా, పిటిషన్ రిసీవ్ రషీద్ ఇవ్వకుండా పిటీషన్ రిసీవ్ కాపీ ఇవ్వకపోవడం, సంబంధిత కాంట్రాక్టర్లు పిలవకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇట్టి విషయం పై స్థానిక ఎస్సైని ఫోన్ ద్వారా వివరణ సంప్రదించగా స్పందించలేదు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న దొంతుల శ్రీనివాస్

*టేకుమట్ల, మే 27, ప్రభాతవార్త*

ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టబద్రుల ఉప ఎన్నికల్లో టేకుమట్ల మండలంలోని గర్మిళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్ టేకుమట్ల మండల కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా మనకు ఓటు హక్కు వచ్చినది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం అయిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఓటు వేయడం నాకు ఎంతో ఆనందదాయక ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## మామిడి చెట్టు నుండి పడి ఒకరి మృతి

*మల్హర్‌రావు, మే 27, ప్రభాతవార్త*



మామిడి చెట్టు నుండి పడి ఒకరు మృతి చెందారు. మల్హర్‌రావు మండలం అన్సాన్‌పల్లి కి చెందిన నరేష్ (35) ఈ నెల 21న తన ఇంటి వద్ద ఉన్న మామిడి చెట్టు ఎక్కి, కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడ్డాడు. మెడ భాగంలో బలమైన గాయం కాగా హుటాహుటిన భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా..ఈనెల 26న నరేష్ మరణించినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

*రేగొండ, మే 27, ప్రభాతవార్త*



మండలంలోని సోమవారం జరిగిన పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 1973 మంది ఓటర్లు ఉండగా అందులో 1450 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వినియోగించుకున్న వారిలో 968 మంది పురుషులు, 482 మంది మహిళలు ఉన్నారు. కొత్తపల్లి గోరి మండలంలో 770 ఓటర్లు ఉండగా 550 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వినియోగించుకున్న వారిలో 368 మంది పురుషులు, 182 మంది మహిళలు ఉన్నారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను డీఎస్పి సంపత్ రావు పరిశీలించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి లో వేరువేరుగా పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటింగ్ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పట్టభద్రులు ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి రాజు నాయక్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రేగొండ మండల కేంద్రానికి చెందిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి కొంకాల మోహన్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని రేపాక గ్రామానికి చెందిన ఆర్మీమేజర్ వంగపల్లి శంకర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీస్ కేంద్రాల వద్ద స్థానిక ఎస్సై ఎన్ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బహిరంగంగానే డబ్బులు పంపిణీ చేసిన మూడు పార్టీల నేతలు తమ పార్టీ నేతకు ఓటు వేయాలని ప్రచారం చేస్తూ బహిరంగంగానే డబ్బులు పంపించేశారు. మూడు పార్టీల నేతలు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోకుండా ఎవరికి బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒక్క ఓటును 500 రూపాయలు పంపిణీ చేయగా, బిజెపి నాయకులు 200 రూపాయలను ఓటర్లకు అందజేశారు. అయితే పట్టభద్రులు కూడా డబ్బులు తీసుకునేందుకు మూడు పార్టీలను ఆశ్రయించారు. చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడిన వారు కూడా ఓటు హక్కు వినియోగించుకేనేందుకు డబ్బులు ఆశించడంతో పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిజాయితీగా ఓటు వేయల్సిన పట్టభద్రులు కూడా డబ్బులు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు.

## శాసనమండలి ఉప ఎన్నిక ప్రశాంతం

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నిక నిర్వహణ షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా నిర్వహించుటలో సహకరించారని ఆయన పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలో 8 వేల మంది పురుషులు, 4535 మంది మహిళలు ఓటు హక్కు, నమోదు చేసుకున్నారని, వారిలో 27వ తేదిన జరిగిన పోలింగ్ లో 5446 మంది పురుషులు, 3223 మంది మహిళలు మొత్తం 8669 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 69.16 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. ఎన్నిక ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహణలో బాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.

**జయశంకర్ వార్త**

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పి కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జెడ్పిహెచ్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అక్కడ పోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే చేశారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన బందోబస్తు నడుమ పశ్రాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ ముగిసింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నిరంతర పర్యవేక్షణ**

*భూపాలపల్లి రూరల్, మే 27, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. పోలింగ్ కేంద్రాలలో యువత బారులు తీరారు. జిల్లా అధికారులు ఉప ఎన్నికలకు సమర్థవంతంగా నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఉప ఎన్నిక కొనసాగింది. జిల్లాలో మొత్తం ఓటర్లు 12,535 ఉండగా 8669 ఓట్లు పోలింగ్ అయ్యాయి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ శాతం 69.16% నమోదైనట్లు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.

## జిల్లా అద్యక్షుడుగా రెండవ సారి హరిక్రిష్ణ ఎన్నిక

*భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అద్యక్షులుగా బేతోజు హరిక్రిష్ణ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. భారత ప్రభుత్వం ఆమోదించబడిన అఖిల భారత పూర్వ సైనిక్ సేవా పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి సుబేదార్ మేజర్ పిఎస్ఎన్ స్వామి ఆద్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో రెండవ సారి బేతోజు మురళీకృష్ణను ఎన్నుకోగా ఉపాద్యక్షుడుగా అభిషేక్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా దుబాసి సాగర్, సంయుక్త కార్యదర్శిగా బొమ్మరపు లక్ష్మణ్‌రెడ్డి, కోశాధికారిగా గన్యారపు సురేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని మాజీ సైనికుల సంక్షేమం కోసం ఎల్లవేళలా శ్రమిస్తామని, సంక్షేమ పథకాలు సైనికులందరికి అందేలా కృషి చేస్తామని ఈ విషయంలో స్థానిక ఎంఎల్ఎ, జిల్లా యంత్రాంగం సహకారం తీసుకుంటామని అన్నారు. మాజీ సైనికులు జనార్ధన్‌రెడ్డి, రత్నాకర్, రాజేందర్, సతీష్, రఘు, మాలోతు ఆషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

**-ఓటుహక్కు వినియోగించుకున్న ప్రజా ప్రతినిధులు**

**-పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ యంత్రాంగం**

*మహబూబాబాద్,మే27,ప్రభాతవార్త*

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సోమవారం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. మొదటగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్





దంపతులు స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు దంపతులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటి చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మాజి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. అదేవిధంగా టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. కాగా పోలింగ్ బూత్‌లో దివ్యాంగ ఓటర్లకు వీల్‌చైర్ సదుపాయం కల్పించి వారిని తీసుకెల్లి ఓటుహక్కును వినియోగించుకునేలా సౌకర్యం కల్పించారు. పట్టభద్రుల ఓటర్లు భారీ సంఖ్యలో క్యూలైన్లో నిల్చొని తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా వైద్యశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది హెల్త్‌క్యాంపు నిర్వహించిన మందులు అందజేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు బందోబస్తు నిర్వహించారు. జిల్లా ఎస్పి సుదీర్‌రాంనాథ్‌కేకన్ స్వయంగా పర్యవేక్షణ చేసి



పోలింగ్ కేంద్రాల వద్ద ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. మహబూబాబాద్‌లో మొత్తం 34933ఓటర్లకు గాను 24285మంది ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో పురుషులు 15850కాగా, మహిళా ఓటర్లు 8435మంది ఓటర్లు ఉన్నారు. మొత్తంగా 69.52శాతంగా ఓటింగ్ నమోదైంది.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే27,ప్రభాతవార్త*



జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ స్వతంత్ర పోరాటంలో 9సార్లు జైలు జీవితాన్ని అనుభవించాడని అన్నారు. నాలుగు సార్లు ప్రధానమంత్రిగా చేసి దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా నిలిచారన్నారు. శాస్త్రసాంకేతిక రంగాలతో పాటు వ్యవసాయ రంగాన్ని కూడా అభివృద్ధి చేశారన్నారు. నెహ్రూ కుటుంబానికి భారతీయులంతా సమాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, ఎండి అరుణ్, ఎస్టి సెల్ అధ్యక్షుడు బోడ రవికుమార్‌నాయక్, అర్బన్ ఎస్టిసెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, సంపంగి రామచంద్రు, ఎస్.కె చాంద్, ఎండి గోపూర్, అశోక్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేర ఏజెన్సీలతో మోసపోయిన బాధితుడు

**-15రోజులుగా చిత్ర హింసలు**

**- బాధితుడి దీనగాథ**

*బయ్యారం,మే27,ప్రభాతవార్త*



ఉద్యోగాల పేరిట ప్రైవేట్ ఏజెన్సిని నమ్మి అనేక ఇబ్బందులు పడుతున్నాడు. ఆ బాధితుడు దీనగాథ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిధిలో మున్షిఫ్ విజయ-రాజుల దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు ప్రశాంత్, చిన్న కుమారుడు ప్రకాష్ వీరు చిన్నతనంలోనే తల్లి దండ్రులను కోల్పోవడంతో బతుకుబారంతో జీవనం గడుపుతున్నారు. ప్రకాష్ కష్టపడి బీటెక్ చదివి హైద్రాబాద్‌లోని ఒ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ ప్రైవేట్ ఏజెన్సి మాటలు నమ్మి ఆస్ట్రేలియాలో జాబ్ ఇప్పిస్తానని నమ్మబలకడంతో గత మూడు నెలల క్రితం ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్టు బాధితుడు అన్న ప్రశాంత్‌కు ఫోన్‌లో తెలిపాడు. బాదితున్ని ప్రైవేట్ ఏజెన్సి వారు ఆస్ట్రేలియా తీసుకెళ్లకుండా మూడు నెలలుగా వివిధ దేశాలను తిప్పి 15రోజుల నుండి కంబోడియాలో పోలీసుల చెరలో చిత్రహింసలు పడుతున్నట్లు భోజనం, నీరు కూడా అందించడం లేదని వారు మమ్మల్ని చంపేస్తారని ఓ వాట్సప్ వీడియో కాల్ ద్వారా బాధితుడు తన అన్నకు వీడియో ద్వారా సమాచారం అందించాడు. తన లాగానే మరో పది మంది చిత్రహింసలు పడుతున్నారని తెలిపాడన్నారు. ఎలాగైన తనను కాపాడాలని తన అన్న ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపిపి

*గూడూరు,మే27,ప్రభాతవార్త*



మండలం లోని గూడూరు, రాములతండా గ్రామాలలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి రమేష్‌నాయక్ సోమవారం పరామర్శించారు. మండల కేంద్రంలోని ముస్లింవాడలో ఇటీవల మృతిచెందిన ఎం.డి షబ్బీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేలు ఆర్ధికసాయం చేశారు. అదేవాడలో మృతిచెందిన షైబున్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి వారికి రూ.2వేల ఆర్ధిక సాయం చేశారు. అదేవిధంగా మండలంలోని రాములు తండాలో ఇటీవల మృతి చెందిన అజారుద్దిన్ కుటుంబ సభ్యులను రమేష్‌నాయక్ పరామర్శించారు.

## ఏజెన్సీలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**-గంగారంలో అత్యధికంగా 80శాతం పోలింగ్**

*గూడూరు,మే27,ప్రభాతవార్త*




ఏజెన్సీ ప్రాంతంలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా జరిగింది. గూడూరు మండలంలో 72శాతం, కొత్తగూడలో 75శాతం, గంగారంలో 80శాతం పోలింగ్ జరిగింది. గూడూరులో 1938ఓటర్లకు గాను 1397మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలోని బాలరు హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం వేళ పోలింగ్ ప్రక్రియ మందకొడిగా సాగినా సాయంత్రం వరకు పుంజుకుంది. తొలిసారి ఓటుహక్కు పొందిన గ్రాడ్యుయేట్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. పలువురు దివ్యాంగులు సైతం తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడ మండలంలో 1061మందికి గాను 795మంది, గంగారంలో 413మందికి గాను 330మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల ఎస్సైలు సిహెచ్ నగేష్, దిలీప్, రవికుమార్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మండలంలో జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్‌లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌లు వేరువేరుగా పరిశీలించారు.

## విద్యుత్‌ఘాతంతో సూడిగేదె మృతి

*మరిపెడ,మే27,ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు విద్యుత్ తీగెలు తగులడంతో సూడిగేదె అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని గాలివారిగూడెంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బాదితుడు చెలమల్ల నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉదయమే మేతకు వెళ్లగా వ్యవసాయ బావి వద్ద పక్కనే ఉన్న 63కెవి విద్యుత్ తీగెలు ప్రమాధవశాత్తు తగులడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. గేదె విలువ సుమారు 50వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ప్రజానాట్యమండలి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే27,ప్రభాతవార్త*



ప్రజానాట్యమండలి రాష్ట్ర రాజకీయ క్లాసులను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ కళాకారులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాకేంద్రంలోని జగన్నాధం భవన్‌లో అలువాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కురవి మండలం తట్టుపల్లి గ్రామంలో జూన్ 5,6,7వ తేదీలలో జరుగనున్నాయని తెలిపారు. ప్రజా కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు వినోద్‌కుమార్, జిల్లా కార్యదర్శి నక్క సైదులు, నూనె శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, మల్లేష్, హరిత, ఖాజాపాషా, నరేందర్, రామయ్య, ఉప్పలయ్య, నాగరాజు, బోరస్వామి, వెంకన్న, నాగేష్, పర్వీన్‌బాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనుగుల రాకేష్‌రెడ్డి విజయం ఖాయం

*బయ్యారం,మే27,ప్రభాతవార్త*



వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎనుగుల రాకేష్‌రెడ్డి విజయం ఖాయమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పోలింగ్ నేపథ్యంలో సోమవారం బయ్యారం పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్ర ఓటర్లు బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలిచారని అన్నారు. ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, ఇతర నాయకులు ఉన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

నెల్లికుదురు, మే 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలో నిర్వహించిన పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలో ఓటింగ్‌కు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 167వ పోలింగ్ కేంద్రంలో మొత్తం 1035 మంది పట్టభద్రులకు గాను 749మంది, 168వ పోలింగ్ కేంద్రంలో 779మంది ఓటర్లకుగాను 669మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. మొత్తం ఈ రెండు





పోలింగ్ కేంద్రాల్లో కలిసి 70%పైగా పోలింగ్ జరిగినట్లు ఎలక్టోరల్ అధికారి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్సై క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాద్ కేకన్ సందర్శించి పరిశీలించారు.

**నర్సింహులపేట :** మండలంలో పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కాగ మండల కేంద్రంలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను రెండింటిని ఏర్పాటు చేయగా, 165వ పోలింగ్ కేంద్రంలో 613ఓట్లకుగాను 460 ఓట్లు పోల్‌కాగ, 166వ పోలింగ్ కేంద్రంలో 562మంది ఓటర్లకుగాను 416 ఓట్లు పోలాయ్యాయి, ఈ క్రమంలో రెండింటిలో కలిసి 74శాతం ఓట్లు పోలయ్యినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు బారీ బందోభస్తు ఏర్పాటు చేశారు.

**ఇనుగుర్తి :** మండల కేంద్రంలో ఒకేఒక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, పట్టభద్రుల ఎన్నిక పోలింగ్ సోమవారం ప్రశాంతగా జరిగింది. 163వ పోలింగ్ కేంద్రంలో 680మంది పట్టభద్రులకుగాను 510మంది ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తహశీల్దార్ దామోదర్ తెలిపారు.

**చిన్నగూడురు :** మండలంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నాడు. మండలంలో మొత్తం 541ఓట్లకు గాను 376మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా ఓటింగ్‌శాతం 69.6శాతంగా నమోదైంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిపి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

ఉమ్మడి వరంగల్ ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీకి సోమవారం జరుగుతున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆత్మకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌తో పాటు మట్టేవాడ, హనుమకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఇస్లామియా కాలేజీ, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ బందోబస్తుతో పాటు పోలింగ్ జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ స్థానిక పోలీస్ అధికారులతో పాటు, పోలింగ్ కేంద్రం ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు.



## ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం ఉదయం 8 నుండి సాయంత్రం 4గంటల వరకు జరుగుతుందని, ఇందుకు సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు తరలించే పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను ఇతర పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేస్తుండగా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న పీవోలు, ఏపీవోలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాలించాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను సీల్, స్టిక్కరింగ్ అంటించడం జాగ్రత్తగా చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 67 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 43,729 మంది పట్టభద్రులైన ఓటర్లు ఉన్నారని అన్నారు. వీరిలో 25,739మంది పురుష ఓటర్లు, 17,990 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆ హడావుడి లేదు

**-మండలి ఎన్నికలో అన్ని చిత్రాలే**

పరకాల-ప్రభాతవార్త:

సాధారణంగా ఎన్నికలంటే పండుగే.. అందరికి పనే. ప్రతి ఒక్కరికి హడావిడి, కంగారు, ఉత్సాహం, అభ్యర్థుల కారణాలు వాళ్లకంటే స్థానికంగా పనిచేసేవారికి ఉపాధి లభిస్తోందన్న ఆనందం మరింత. ఇలా సాధారణ ఎన్నికలు వచ్చాయంటేనే అన్ని ప్రాంతాలు ఉత్సహ వాతావరణాన్ని సంతరించుకుంటాయి. కానీ సోమవారం జరిగిన పట్ట భద్రుల శాసనమండలి ఎన్నికలు కూడా ఎన్నికలే అయినా ఆ ఉత్సవాలు, ఆ హడావిడి లేకుండా పోయింది. అభ్యర్థులు సంఖ్య అధికంగా ఉన్నా వారి ప్రచారంలో సాధారణ ఎన్నికల జోరు లేదు. అయితే పోలింగ్ తేదీ దగ్గర పడుతోందంటే ఎన్నెన్ని సంతర్పణలు, మరెన్ని వంపకాలు జరిగేవో బహిరంగరహస్యమే. ఆ సీన్ మాత్రం ఈ పట్టభద్రుల ఎన్నికల్లో ఒకింత ఎక్కువగా కన్పించింది. మరోవైపు ఎన్నికల పోలింగ్ కేంద్రాలు జాతరలా కన్పించేవి. బారులు తీరిన ఓటర్లతో అంతా సందడిగగా ఉండేది. కానీ ఎమ్మెల్సీ ఎన్నికలు మాత్రం పెద్దరికాన్ని సంతరించుకున్నాయో అనిపించేలా సాగిపోయాయి. పోలింగ్ కేంద్రాల్లో అరకొరగా ఓటర్లు రావటం, ఓట్లు వేసి వెనుతిరగటం జరిగిపోయింది. దీంతోపాటు ఆయా పార్టీల నేతలు కేంద్రాల వద్ద ఉన్నప్పటికీ అప్పటి హడావిడి ఏ మాత్రం లేదు. ఈ శిబిరాల వద్దకు వెళ్లి ఓటర్ల సంఖ్య కూడా చాలా తక్కువే. పట్టభద్రులకు సంబంధించి వారి ఓట్లు, వరుస సంఖ్య, పోలింగ్ కేంద్రం వంటి సామాచారాలన్నీ వారు ముందుగానే సేకరించుకుని ఉంచుకున్నారు. దీంతో ఎవరికీవారు ఓటు వేసి వెనుతిరుగుతూ కన్పించారు. ఇదే సమయంలో సాధారణ ఎన్నికలలోనైతే ఆటోలు, లారీలతో సహా ఏ వాహనం అనుకూలంగా ఉంటే ఆ వాహనాన్ని ఓటర్లను తరలించడానికి వినియోగించేవారు. పెద్దల సభకు పోలింగ్ జరుగుతున్న కారణంగానేమోగాని ఈసారి ఓటర్లను తరలించేందుకు పెద్దగా వాహనాలు వినియోగించకపోవటం విశేషం. పోలింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థుల ప్రచారం కూడా తక్కువగానే కన్పించింది. అసలు ఎన్నికల పోలింగ్ సోమవారం జరిగిందా అన్నది కూడా కొంతమందికి తెలియని విధంగా ముగిసిపోయిందంటే అతిశయోక్తి కాదు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నేతలు, పార్టీల ప్రతినిధులు కొంత హడావిడి చేస్తూ కన్పించారు. అంతేకాకుండా పెద్ద ఉపశమనం ఏమిటంటే పోలింగ్ కేంద్రాల వద్ద మందుబాబుల తాకిడి లేకపోవటం.

# తొర్రూరు వార్త

## దంచికొడుతున్న రోహిణి

**-ఎండలకు బెంబేలెత్తుతున్న జనం**

**-ఉదయం నుండి సాయంత్రం వరకు అదే జోరు**

**-వారం రోజుల పాటు ఇబ్బంది పెట్టనున్న ఎండలు**

పరకాల-ప్రభాతవార్త:

రోహిణి కార్తెలో రోళ్ల పగిలిపోతాయనే సామెత నిజమా అనిపిస్తోంది...ఎండల నేపథ్యంలో ఇళ్ల నుండి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. ఉదయం 8గంటల నుండే ఎండలు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండల ప్రభావం నెలకొనడంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. వానాకాలం ముందు ఎండల ప్రభావం నేపథ్యంలో జనం ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్నం పూట రోడ్లు నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. వ్యవసాయ పనులు చేసే రైతులు కూడా మధ్యాహ్నం వరకు పనులు చేసుకుని ఇళ్లకు చేరుకుంటున్నారు. సాయంత్రం 5 వరకు ఎండలు ఏమాత్రం తగ్గడం లేదు. మధ్యాహ్నం 12 లోపల సాయంత్రం 5తరువాత ఇళ్ల నుండి బయటకు వెళ్లాలని ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో బయటకు వెళ్తే ఇబ్బందులు తప్పవని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఎండలు పెరిగిపోయిన నేపథ్యంలో వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. స్కూళ్లకు సెలవులు ఇవ్వడంతో రోడ్లపై పిల్లలు ఎక్కువ మంది దర్శనమిస్తున్నారు. కాలనీల పరిధిలో ఎక్కడ చూసినా పిల్లలే ఎక్కువ మంది కనిపిస్తున్నారు. ఎండల నేపథ్యంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరోవారం రోజుల్లో వానాకాలం ప్రారంభం కానుంది. అప్పటి వరకు ఎండల తీవ్రత తగ్గే అవకాశాలు ఎంతమాత్రం కనిపించడం లేదు. ఈసారి ముందుగానే తొలకరి పలకరించనుందని ఇప్పటికే వాతావరణ శాఖ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అందులో మరో వారం రోజుల పాటు ఎండల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లే మాత్రం జాగ్రత్తలు తప్పనిసరి.

## పట్టభద్రులను పట్టించుకోని నాయకులు

**-ఆర్భాటం ఎక్కువ..ఆదరణ తక్కువ**

**-40 శాతం ఓటర్లకే పారితోషకం**

**-జాబితాలో పేర్లు లేని అర్హులు**

పరకాల-ప్రభాతవార్త:

పరకాల సెగ్మెంట్ పరిధిలో ప్రధాన పార్టీల నాయకులు పట్టభద్రులను పట్టించుకోలేదనే ఆరోపణలు సోమవారం పరకాలలో చర్చనీయాంశంగా మారాయి. పట్టభద్రుల తమ ఓట్లను నమోదు చేసుకున్న జాబితాలో పేర్లు రాకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. పట్టభద్రుల పట్టు కోసం ప్రధాన పార్టీలు జాబితాలో ఉన్న 40-50శాతం మందికే పారితోషకం అందించడం కూడా పట్టభద్రులను నిరాశకు గురిచేసిందని పలువురు వాపోతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ప్రతిసారి ఓటు నమోదు చేసుకున్న జాబితాలో పేరు రావడం లేదని పలువురు అంటున్నారు. ప్రదాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు సైతం ఆయా బూతుల పరిధిలోని పట్టభద్రుల జాబితాలో వారిని గుర్తించకుండా తమకు అనకూలమైన వారి పేర్లతో ప్రత్యేక జాబితా రూపొందించి పారితోషకాలు అందించడం గమనార్హం. దీంతో కొందరు ఓటర్లు తమ ఓటు వేయకుండానే వెను దిరిగినట్లు తెలిసింది. మూడు ప్రధాన పార్టీల్లో ఒక పార్టీ రూ.300, మరో పార్టీ రూ.300లు ఇవ్వగా, ఇంకొక పార్టీ రూ.500ల చొప్పున పారితోషకం అందించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పరకాల డివిజన్ పరిధిలో ఏ పార్టీకి మెజారిటీ వస్తుందోననే సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఎండ తీవ్రత కూడా అధికంగా ఉండడంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి ఉత్సాహం కనిపించకపోవడం గమనార్హం.

# సజావుగా సాగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

**సంగెం, మే 27, ప్రభాతవార్త :**





తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వములోని ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలవడముతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అనివార్యం అయింది. ఈ నేపథ్యంతోనే రాష్ట్రంలో నల్లగొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం రోజున జరిగిన నిర్వహణలో భాగంగా సంగెం, గీజుగొండ మండల కేంద్రాలలో ఆయా పోలింగ్ బూతుల్లోకి అర్హులైన పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోవడానికి ఆయా గ్రామాలనుండి పోలింగ్ కేంద్రాలకు పది నిమిషముల ముందే చేరుకున్నారు. దీంతో ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు మండల కేంద్రాలలో ఎలాంటి చిన్న అవాంచనీయ సంఘటనలు జరగకపోవడముతో ప్రశాంతముగా ఓటర్స్ తమ ఓటును సజావుగా వేశారు. సంగెం మండలములోని మొత్తము అర్హులైన పట్టభద్రుల ఓటర్స్ 2,576 ఓటర్లు ఉండగా ఇందులో పోలైన ఓట్లు 2,026 పోల్ కాగా మహిళా ఓటర్స్ 250 కాగా, పురుషుల ఓటర్స్ 521, తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. బూతుల వారిగా పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి బూత్‌లో 771 పోల్ కాగా, రెండవ బూత్‌లో 556, మూడవ బూత్‌లో 660 పోల్ కాగా మొత్తము ఓట్లు 78.68 శాతం పోలాయినాయి. ఇది ఇలా ఉంటే గీజుగొండ మండల కేంద్రములో ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయగా ఇందులో మొత్తము ఓటర్స్ 2,989 ఓటర్లు కాగా మొదటి బూత్‌లో 600 ఓట్లు పోల్ అవ్వగా ఇందులో 368 పురుషులు, 232 మహిళలు పోల్ అవ్వగా, రెండవ బూత్‌లో 567 మొత్తము ఓటర్స్, 353 పురుషులు, 214 మహిళలు, మూడవ బూత్‌లో మొత్తము ఓటర్స్ 604 నాలుగు పోల్ అవ్వగా పురుషులు 369, మహిళలు 235, నాలుగవ బూత్‌లో మొత్తము 292 పోల్ అవ్వగా పురుషులు 370, మహిళలు 222 మంది తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. సంగెం మండల కేంద్రములో పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. అదేవిధిగా గీజుగొండ మండల కేంద్రములో సీఐ పవన్ కుమార్, ఎస్సై వెంకన్న పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఘర్షణలకు తావు ఇవ్వకుండా భారీ బందోబస్తు ఏర్పాటు గావించి సంగెం, గీజుగొండ మండల పోలీస్ బలగాలు ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నడిపించారు. పోలింగ్ అనంతరము ఆయా పోలింగ్ కేంద్రాల బూతుల నుండి కట్టుదిట్టమైన బద్రతతో పోలింగ్ బాక్సులను వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలించారు.

# లోక్‌సభ ఎన్నికల కౌంటింఘున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**లోక్‌సభ ఎన్నికల కౌంటింఘున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**- లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ పై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**- వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్**

*వరంగల్ కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త :*




లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వివరించారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు గ్యానేష్ కుమార్, డాక్టర్ సుక్ భీర్ సింగ్ సందులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలని, పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వివిప్యాట్ లెక్కింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి కౌంటింగ్ హాల్లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బృందాలను నియమించాలని, కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి ఎలాంటి పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద సోమవారం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మన భారతదేశంలో స్వతంత్రం కోసం బ్రిటీష్ వారితో పోరాటం చేసి జైలుకు పోయి లాటి దెబ్బలు లెక్కచేయకుండా విజయం సాధించిన వ్యక్తి మన జవహర్లాల్ నెహ్రూ అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత తొలి ప్రధానిగా మౌలిక వసతులు, సాగునీరుకు ప్రాజెక్టులు కట్టి వ్యవసాయం పంటలు పండే విధంగా నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు కట్టి ప్లాన్ ప్రకారం ఎన్నో డ్యాములు నిర్మించి, దేశాన్ని ముందుకు నడిపించిన ఘనత మన ప్రధాని జోహార్ లాల్ నెహ్రూకే సాధ్యమైందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఎండి.వాజిద్, టౌన్ ప్రెసిడెంట్ దాకూర్ ప్రకాష్, సోమ రవీందర్ రెడ్డి, టౌన్ మహిళా అధ్యక్షురాలు స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# రాష్ట్ర స్థాయి టైక్వాండోలో జిల్లా క్రీడాకారులకు మెడల్స్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



హైదరాబాదులోని పిండి పుల్లారెడ్డి గార్డెన్స్‌లో ఈనెల 26న నిర్వహించిన రాష్ట్రస్థాయి టైక్వాండో క్రీడలలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన విద్యార్థులు ఎస్.భారత్ కుమార్ రెడ్డి, ఎన్.రుచిక రెడ్డిలు గోల్డ్ మెడల్స్ సాధించగా.. ఈ.అక్షర, ఎస్.మధుర, ఎం.దీక్షిత, ఎం.విగ్నేష్‌లు సిల్వర్ మెడల్స్... ఎం.కీర్తన, ఎస్.గౌతమి, సింధు, అక్షయ, పి.వరుణ్, ఈ.నవదీప్ తేజ్‌లు బ్రొంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన క్రీడాకారులను మాస్టర్ రాధా టైక్వాండో అధ్యక్షులు మీసాల పరమేశం, జిల్లా సెక్రెటరీ మాస్టర్ కూలర్ కృష్ణ, టీ.మల్లేశం, ఏర్పుల శివప్రసాద్‌లు సన్మానించి అభినందించారు.

# యాదగిరిగుట్టలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ పూర్తి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న పట్టభద్రులు పోలింగ్ బూతుల వద్ద బారులు తీరిన యువత పెద్ద మొత్తంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించిన పోలీసులు సాయంత్రం వరకు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదగిరిగుట్ట మండలంలో 75.75 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తం 2,100 మంది పట్టభద్రులు ఉండగా 1,591 తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 941,స్త్రీలు 650 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

**జిల్లా వ్యాప్తంగా 76.28శాతం నమోదు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా వ్యాప్తంగా వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 23,419మంది ఉండగా వారిలో 14,915మంది పురుషులు, 8,503మంది మహిళా ఓటర్లు ఉండగా ఒకరు ఇతరులు ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెండు డివిజన్‌లలో 27పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించిన పోలింగ్‌లో మొత్తం 17,863మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా వీరిలో 11,573మంది పురుషులు, 6,289మంది మహిళ ఓటర్లు తమ ఓటును సద్వినియోగం చేసుకోగా 76.28శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు.

**పోలింగ్ నమోదు శాతం వివరాలు..:**

ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లు ఉదయం 10గంటల వరకు మొత్తం 2,396మంది తమ ఓటుహక్కును వినియోగించుకోగా ఇందులో 1,670మంది పురుషులు, 726మంది మహిళా ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోగా 10.24పోలింగ్ శాతం నమోదైంది. అదేవిధంగా మధ్యాహ్నం 12గంటల వరకు 6,647మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా అందులో 4,205మంది పురుషులు, 2,442మంది మహిళా ఓటర్లు ఉండగా 28.38శాతం నమోదైంది. మధ్యాహ్నం 2గంటల వరకు 11,629మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోగా అందులో పురుష ఓటర్లు 7,046మంది ఉండగా మహిళా ఓటర్లు 4,582మంది కాగా, ఒకరు ఇతరులు ఓటుహక్కు వినియోగించుకోగా 49.66శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 4గంటల వరకు 16,767మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోగా అందులో 10,641మంది పురుష ఓటర్లు, 6,125మంది మహిళా ఓటర్లు ఉండగా 71.60శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ చివరి వరకు 17,863మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా 11,573మంది పురుష ఓటర్లు, 6,289మంది మహిళా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా 76.28శాతం పోలింగ్ నమోదైంది.

పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నిర్వహణ షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు ప్రజలు జిల్లాయంత్రాంగం సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా నిర్వహించటంలో సహకరించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా తెలిపారు. ఎన్నిక ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరగడంపట్ల ఆయన సంతోషం వ్యక్తంచస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహణలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరిని ఈసందర్భంగా ఆయన అభినందించారు.







# ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ పి. ప్రావీణ్య

**వరంగల్ కలెక్టరేట్, మే 27, ప్రభాతవార్త :**



వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగిందని, ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, గ్రాడ్యుయేట్ ఓటర్లు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐడి కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ



**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:**

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీకి సోమవారం జరుగుతున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌తో పాటు మట్వేవాడ, హనుమకొండ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ఇస్లామియా కాలేజీ, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమీషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ బందోబస్తుతో పాటు పోలింగ్ జరుగుతున్న తీరును పోలీస్ కమీషనర్ స్థానిక పోలీస్ అధికారులతో పాటు, పోలింగ్ కేంద్రం ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట భద్రత నిర్వహించిన ఎస్పీ

**పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం**

**మావోయిస్టు ప్రాంతాల వద్ద బలగాల మోహరింపు**

**ములుగు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డా.శబరీష్**

**ములుగు, మే 27, ప్రభాతవార్త :**



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందో బస్తు నిర్వహించారు. ములుగు జిల్లాలో గల తొమ్మిది మండలాలలో ఈ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పలు మండలాల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. జిల్లాలో మొత్తం 17 పోలింగ్ కేంద్రాలు ఉండగా 13 అతి సమస్యాత్మకమైన కేంద్రాలు ఉండగా ఒకటి మాత్రం మావోయిస్టు ప్రభావిత కేంద్రంగా పోలింగ్ జరిగింది. 300 మంది స్టాటిక్ బందో బస్తు తో పాటు రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ (సబ్ ఇన్స్ పెక్టర్ ర్యాంక్ ఆఫీసర్ నేతృత్వంలో) స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ (ఇన్స్ పెక్టర్ ర్యాంక్ ఆఫీసర్ నేతృత్వంలో) మరియు క్విక్ రెస్పాన్స్ టీములు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు హాజరయ్యేందుకు మోహరించబడ్డాయి అని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ని సమర్థవంతంగా అమలు పరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లు, ఎన్నికలకు సంబంధించిన సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల సరిహద్దు వెంబడి స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు నిర్వహిస్తున్నారని ఎన్నికలను సమర్థవంతంగా విష్పక్షపాతంగా జరిగేందుకు కృషి చేసినట్లు ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.

# పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సోమవారం భూపాలపల్లి, గణపురం, చిట్యాల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగినట్లు తెలిపారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 16 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 12535 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. 52 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవడంతో ఓటర్లు ప్రాధాన్యత క్రమంలో నంబర్లు వేశారని అన్నారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కు వినియోగానికి పట్టభద్రుల ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద టెంట్లు, కూలర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరం పరిధిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ చేయడం జరిగిందని, కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల రద్దీ దృష్ట్యా ఉన్నదని, సత్వరం ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని పిఒ లను ఆదేశించినట్లు తెలిపారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని అంతటి ప్రాధాన్యత కలిగిన ఓటును తప్పని సరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మంగీలాల్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# పిఎచ్‌సిని డిఎంఅండ్‌ఎచ్ఓ ఆకస్మిక సందర్శన

**నెల్లికుదురు, మే 27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక అస్పత్రికిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిబాయి సోమవారం ఆకస్మీకంగా సందర్శించారు. ఈ సందర్భంగా అస్పత్రికి సంబంధించిన పలు రికార్డులను, అస్పత్రిలో నిర్వహించిన కాన్పులకు సంబంధించిన రికార్డులను, అస్పత్రి సిబ్బందికి సంబంధించిన పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....అస్పత్రికి వచ్చిన రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండాలని, సిబ్బంది పనితీరుపై డాక్టర్ ఎప్పుడు పర్యవేక్షణ ఉండాలని సూచించారు. రోగులకు సేవలందించడంలో విదుల్లో ఏలాంటి నిర్లక్ష్యం వహించొద్దని పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యుటి డిఎంఅండ్‌ఎచ్ఓ డాక్టర్ నాగేశ్వర్‌రావు, పిఒ ఎన్‌సిడి డాక్టర్ విజయ్. డాక్టర్ శ్రవణ్ పిఒ సికిల్‌సెల్ వ్యాదులు, స్థానిక డాక్టర్ వంశీక్రిష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

